స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 * సంచిక 326 * హైద్రాబాద్ 18-12-62 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

బొంబాయి పోలింగులో 14 కేంద్రాలందే 3 లక్షల 13 వేలకుపైగా నిధి

బొంబాయి, డిసెంబర్ 17

బొంబాయిలో జాతీయరక్షణనిధి నిమిత్తం నిన్న జరుపబడిన అపూర్వమైన వోట్లు ఓట్ల పోలింగ్‌కు చెందిన 24 కేంద్రాల్లోని 14 కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ పెట్టెలు తెరచి నేడు అందున్న వోట్లు లెక్కించగా 9 లక్షల 18 వేల రూపాయలకుపైగా ఉన్నట్లు ప్రకటించబడింది. కొన్ని పెట్టెల్లో బంగారు గాజులు, వంద రూపాయల నోట్లు, డాలర్లు కూడా ఉన్నాయి. మిగిలిన కేంద్రాల్లోని పెట్టెల వోట్ల ఓట్ల లెక్కింపు రేపు సాగుతుంది.

రక్షణనిధికి ఆగాఖాన్‌చే 2 లక్షలు విరాళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

ఇస్లామీయమతాధిపతి ఆగాఖాన్ భారత జాతీయ రక్షణనిధికై 2 లక్షల రూపాయలు విరాళము ఇచ్చాడు. నేడు ఇస్లామీయప్రతినిధివర్గ నాయకుడు వజీర్ ఐ.ఎన్. హోటీ ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి అందులో లక్షరూపాయలకు ఒక చెక్కును అందజేశాడు. ఇండియా-చైనా సరిహద్దు వివాదములో ఆగాఖాన్ వర్గీయులంతా ఇండియాను బలపరచగలరని హోటీ ప్రధాని శ్రీ నెహ్రూకు హామీఇచ్చాడు. చైనా దురాక్రమణ తొలగిపోయేవరకూ ఇస్లామీలు రక్షణనిధి సేకరించి పంపుతారని ఆతడు చెప్పాడు.

బోందిలాకు పన్నెండుమైళ్ల లోపునే చైనా సేనల గస్తీ కేంద్రం?

రాష్ట్ర శాసనసభ సమావేశం ముగింపు

హైద్రాబాదు, డిసెం 17

నేడు రాష్ట్ర శాసనసభ ప్రస్తుత సమావేశాన్ని ముగించింది. ఈ సమావేశం పక్షం రోజులు జరిగింది.

డిసెంబర్ మూడవ తేదీన అసెంబ్లీ సమావేశం ప్రారంభమైంది. చైనా దురాక్రమణను ఖండిస్తూ అధికార తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశంలో అదనపు భూమి శిస్తుమండి కొన్ని వర్గ భూములకు మినహాయింపు ఇచ్చే బిల్లు వంటాయత్ సమితులు బిల్లా పరిషత్తుల శాఖ స్వతంత్రి పొడిగించే బిల్లులాంటి ప్రధానమైన శాసనాలు జేయబడినవి.

నేడు సమావేశం ముగింపబడే ముందు రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన బిల్లు జాయింట్ సెలక్ట్ కమిటీకి నివేదింపబడింది. ఆంధ్ర తెలంగాణాలలోని కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకుల రెంటిని విలీనంచేసే బిల్లు తెలంగాణా ప్రాంతీయ సంఘానికి నివేదించబడింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లు ఈ విశ్వవిద్యాలయాన్ని రాజేంద్రనగర్ లో ఏర్పరచడానికి ఉద్దేశించినది. గ్రామీణ ప్రజలకు వ్యవసాయ శిక్షణానాన్ని ఆధునిక రీతులను బోధించేందుకు వ్యవసాయ రంగంలో పరిశోధనల సాగించేందుకు ఈ విశ్వవిద్యాలయ స్థాపన లక్ష్యము కాగలదు. ప్రస్తుత వ్యవసాయ కళాశాల ఈ విశ్వవిద్యాలయానికి సూర్యుడవుతుంది.

"మాతృదేశ రక్షణలో మన కర్తవ్యం"

శ్రీశంకరాచార్య స్వామిగళ్ రేడియో ప్రసంగం

హైద్రాబాదు, డిసెం 17

భారత ప్రజలు భగవద్గీతనుంచి తాళము నేర్చుకొని చైనా దురాక్రమణను ప్రతిఘటించాలని శ్రీశంకరాచార్య స్వామిగళ్ తమ రేడియో ప్రసంగములో విజ్ఞప్తి చేశారు.

కామాక్షీదేవి యుద్ధాలలో విజయాలను ప్రసాదిస్తూ సర్వప్రజలను కాపాడుతూ ఉంటుందనీ, ఈ తరుణములో మన మాతృభూమి రక్షణకు సమర్పణాన్ని సమర్పించాలనీ, ప్రతిగ్రామములోనూ హనుమంతుని పుత్రికగను యధాశక్తిగా పని చేస్తూ పుష్పాలతో ఆరాధిస్తే ఆ దేవత విజయలక్ష్మియై మనకు విజయాన్ని ప్రసాదించగలదని శ్రీ శంకరాచార్య ప్రవచించారు.

ప్రజలు నిర్వహించవలసిన కృషిని గురించి ప్రస్తావిస్తూ "మనము విజయాన్ని సాధించేవరకూ ప్రభుత్వ విధానాల విషయములో మంత్రులకు స్నేహపూర్వకమైన సలహాలివ్వాలనీ భారతీయులందరూ భగవంతుణ్ణి భక్తి ప్రపత్తులతో కొలవాలనీ మన సైనికులు ధైర్య సాహసాలతో పోరాటం సాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కొత్త సమస్యల్ని సృష్టించిన ఆసియా సంఘటనలు

కెనెడీ, మాక్మిలన్ చర్చనీయాంశాలు

లండన్, డిసెం 17

ఆసియాలో గొప్ప సంఘటనలు జరిగాయి. చైనా నూతన ఉద్యమము, సిద్ధాంతరీత్యా రష్యా మండి చైనా వేరుపడడం, ఇండియాపై చైనా దాడి-ఇవన్నీ కొత్త సమస్యల్ని సృష్టించాయి అని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు లండన్ పార్లమెంటులో ప్రస్తావించాడు.

వాషింగ్టన్ లో కెనెడీ, మాక్మిలన్‌లు శిఖరాగ్రతరాలు జరుపనున్నారు.

రాష్ట్రంలో మద్యనిషేధం

కేసులు, జరిమానాల వసూళ్ళ వివరాలు

హైద్రాబాదు, డిసెం 16

నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పి. వి. రమణారెడ్డి అడిగిన ప్రశ్నకు రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు జవాబుచెబుతూ యీ క్రింది ప్రకటన చేశారు. 1960-61 లో 1,44,590 కేసులు పెట్టబడ్డాయని 1960 ఏప్రిల్ నుంచి 1961 జనవరి వరకు జరిమానాగా రూపములో రూ. 24,68,929 లు వసూలైనదని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. 1931 జనవరి 31 వరకు పోలీసుశాఖ ఆధ్వర్యాన మద్యనిషేధము అమలు పరచబడిందని రాష్ట్ర మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు తెలియజేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యాన యిది అమలు జరిగే సమయంలో దీని క్రింద ప్రత్యేకఖర్చు యేమీ జరగలేదన్నారు. 1961 ఫిబ్రవరి 1వ తేదీనుంచి 1931 మార్చి 31వ తేదీ వరకు మద్యనిషేధము అమలుకు రు.2,16,907లు మొత్తం ఖర్చు అయిందని 1961 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 1961 డిసెంబర్ 31వ తేదీ వరకు రూ. 21 30,9 0లు మొత్తము ఖర్చు అయిందని ఆయన వివరించారు.

నర్గిస్ అస్సాంగవర్నర్!

హైద్రాబాద్, డిసెం 17

పెరల్ హార్బర్ విశాఖపట్నంలో ఉంది; బ్లడ్ బాంక్ అంటే మనిషి శరీరం; ముసోలిని దీపాన్ని తన పెట్టినవాడు.... ఎస్.ఎస్.ఎల్.సి. స్టాండర్డ్ గల గ్రూప్ 4- పర్వీసుల జవాబు పత్రాలలోని ఈ విశేషాలు. 1960-61 రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ నివేదిక ద్వారా తెలియాయి. మరికొన్ని విశేషాలు కూడా ఇవిగో-

తిన్నా గెరిల్లా ఉద్యమాన్ని స్థాపించాడు; మీనవ ఇండియాలో లక్ష్య అరబ్ రిపబ్లిక్ రాయబారి; నర్గిస్ అస్సాం గవర్నర్....

అభ్యర్థులకు వ్యాకరణము రాదట. పదాలన్నెల్లింగ్ అవలేరాదట. గ్రూప్ 1- పర్వీసులు అంటే పి.ఏ. అనర్స్ స్థాయి వారి జవాబు పత్రాలలో కూడా వ్యాకరణ దోషాలు తలాతోకలేని వాక్యాలూ ఉంటున్నాయట.

సిల్కునూలు వాయిదా వ్యాపారం నిషేధం

న్యూఢిల్లీ, డిసెం 17

సిల్కునూలు, స్పైరల్ ఫైబర్ నూలు వాయిదా వ్యాపారాన్ని దేశమంతటా నిషేధిస్తూ భారత ప్రభుత్వము నేడు ఉత్తర్వు చేసింది. ఇదితక్షణం అమల్లోకి వచ్చింది.

ఈ నూలు వ్యాపారంలో యీ వరకే ఏర్పాటైన వాయిదా కంటాక్టులన్నీ నేటి వ్యాపారం ముగిసే సమయానికి ఉన్నధరలకు సర్దుబాటు కావాలి

మద్యనిషేధంపై వాద వివాదాలకు దిగరాదు

కాంగ్రెసువారిని కోరుతూ ప్రదేశ్ కార్యవర్గం తీర్మానం

హైద్రాబాదు, డిసెం 17

ఈ నెల 16వ తేదీనుండి వచ్చేజనవరి 26 వరకు జాతీయ రక్షణ నిధి సేకరణ ఉద్యమంనిర్వహించాలనీ నిర్ణీతమయిన టార్గెట్ మూడున్నరకోట్లకు యీనిధి సేకరణ తగ్గరాదనీ యీ ఉదయము ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

మద్యనిషేధ సమస్యపై కాంగ్రెసువారు పత్రికలద్వారానూ, వేదికల మీద గానీ ఎట్టి వాద వివాదాలకూ పూనుకోరాదని కూడా ప్రదేశ్ కార్యవర్గం తీర్మానించింది.

జాతీయ అంతర్జాతీయ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రక్షణ వ్యవహారాల దృష్ట్యా ప్రభుత్వమే శిక్షణ కేంద్రాలు నిర్వహించనున్నందున ప్రదేశ్ కాంగ్రెసు తరపున మూడు నాలుగుదినాల పాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి కాంగ్రెసువారు ప్రభుత్వ శిక్షణ కేంద్రాలలో చేరడానికి ప్రోత్సాహమివ్వాలని కూడా నిర్ణయించబడింది.

గాంధీభవన్ ఆవరణలో కాంగ్రెసు పంచ శతాబ్ద కోసము 5 వేలలోపు ఖర్చుతో గ్యారేజీ నిర్మాణముకూడా ప్రదేశ్ కార్యవర్గం నిర్ణయించి అధ్యక్షునికి అధికారం యిచ్చింది.

శ్రీమతి ఎస్.ఎల్.దేవిచే 23 తులాల బంగారం వితరణ

హైద్రాబాద్, డిసెం 17

ఆదోని నుండి శాసనసభకు ఎన్నికైన శ్రీమతి ఎస్.ఎల్. దేవి నేడు ముఖ్యమంత్రినికలిసి జాతీయ రక్షణ నిధికై 23 తులాల బంగారం విరాళం ఇచ్చారు. ఆకాంతర పరిస్థితి తొలగే వరకూ ఆమె తన వేతనాన్ని రక్షణ నిధికి ఇవ్వదలిచారు కూడా.

ఆమె తన నియోజక వర్గములో రక్షణ నిధి సేకరణకు పూనుకుంటానని చెప్పారు.

శ్రీమతి రెడ్డి రత్నమ్మ (ఎం.ఎల్.ఎ.) కూడా ఒక తులము బంగారము అందజేశారు.

బొంబాయి నగర కీమతుల పర్యటన

ష్ట్రంలో రక్షణ నిధి సేకరణ కృషి

హైద్రాబాదు, డిసెం 17

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర రక్షణ సంఘము ఆహ్వానాన్ని పురస్కరించుకొని మజిపురి నృత్యాలలో పేరెన్నికగన్న బొంబాయిలోని యూపేరిపోదరి మణులు డిసెంబరు 20 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకూ ఆంధ్రప్రదేశులో పర్యటిస్తారు. రంజన, దర్శన అనే ఈ సోదరీమణులు నృత్య ప్రదర్శన లిచ్చినపోటల్లా ప్రేక్షకుల ప్రశంసలనే గాక కళా విమర్శకుల మన్ననలను కూడా పొందారు. ఈ సోదరీమణులు విశాఖపట్నం (డిసెంబరు 20), విజయవాడ (డిసెంబరు 22), ఖమ్మం (డిసెంబరు 23), హైద్రాబాదు (డిసెంబరు 25), వరంగల్లు (డిసెంబరు 26) లలో నృత్య ప్రదర్శనలిస్తారు.

ఈ ప్రదర్శనలు జాతీయ రక్షణ నిధి సహాయార్థము ఏర్పాటు చేయబడుతున్నాయి.

మంగోలియాకు భారత రాయబారి

న్యూఢిల్లీ, డిసెం 17

సోవియటు రష్యాలో భారత రాయబారి, శ్రీ త్రిలోకీనాథ్ కౌలును మంగోలియాలో కూడా భారత రాయబారిగా నియమిస్తూ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. ఆయన నివాసము మాస్కోలోనే వుంటుంది.

ఢిల్లీలో మాగ్జొసాల్డ్

న్యూఢిల్లీ, డిసెం 17

భారత దేశంలోని మాజీ ఫిలిప్పైన్ కమీషనర్ మాల్కంమాగ్జొసాల్డు నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీని కలిశారు. ఇండో-పాకిస్తాన్ మంత్రి వర్గస్థాయి చర్చలకై భారత ప్రతినిధి వర్గ నాయకుడుగా వెళ్ళుతున్న రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌ను కూడా ఆయన కలిసి చర్చించారు.

ప్రధాని నెహ్రూతో ఈ మధ్యాహ్నం ఆయన విందు కుడిచాడు. నిన్న నాతడు ప్రధానితో సంభాషించాడు.

రక్షణకు తోడ్పడండి

రక్షణ డిపాజిట్ పత్రాలలో పెట్టుబడి పెట్టండి.

అస్సాంకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రముఖులు

శ్రీ బ్రహ్మయ్య సూచనకు శ్రీ గోస్వామి ఆమోదం

హైద్రాబాదు, డిసెం 17

అస్సాం ప్రజలకు యీ ఆపాంతర పరిస్థితిలో ఆదరణనిచ్చి సేవచేయడానికై అనుభవజ్ఞులైన ప్రముఖ కాంగ్రెసు వాదులు ఆంధ్రప్రదేశ్ నుండి త్వరలో బందులుదేర నున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య అస్సాం ప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందగోస్వామికి ఒక లేఖ వ్రాస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకుల్ని అస్సాం పంపగలమని వ్రాశారు. శ్రీ గోస్వామి జవాబు వ్రాస్తూ యీ పని పాదవను అహ్వానించారు.

శ్రీ బ్రహ్మయ్య రాష్ట్రనాయకులకు లేఖ విజ్ఞప్తి చేస్తూ అస్సాం వెళ్ళడానికి సంసిద్ధముగా ఉండాల్సిందిగా సూచన చేశారు

ఈ యేడాది కలరాకు 1900 మంది బలి

హైద్రాబాద్, డిసెం 17

ఈ సంవత్సరము నవంబరు ఆఖరు వరకు రాష్ట్రమంతా కలరాకు 1900 మంది మరణించారని నేడు అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టి నాకర్షిస్తూ తేబడిన ప్రశ్నకు జవాబిస్తూ వైద్యమంత్రి శ్రీ శివరాజువసాన్ తెలిపారు.

1961లో కలరావల్ల మరణించిన వారి సంఖ్య 739 మాత్రమే. 1960లో కలరా మృతులు 988, 1959 లో 673 మంది ఉన్నారు.

రెండు లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, డిసెం 17

భారత ప్రభుత్వం యీవారమలో 2 లక్షల మెట్రిక్ టన్నుల పంచదారను ఫ్యాక్టరీలు మార్కెటులో అమ్మేందుకు విడుదల చేసినట్లు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ డైరెక్టరు కార్యాలయం తెలియజేసింది.

వాలాంగ్ పునరాక్రమణకు భారత పౌరసిబ్బంది ప్రయత్నం

ముందుగా స్కోటింగ్ కార్యక్రమాలు

ప్రారంభం: లడక్‌లో పరిస్థితి యథాతథమేనట

న్యూఢిల్లీ, డిసెంబరు 17

చైనాదళాలు బోందిలాకు నేరుగా ఐదుమైళ్ళ దూరాన రోడ్డు మార్గంగానైతే 12మైళ్ళ దూరాన ఉన్నాయనీ దిరాంగు జాంగ్ దారిలో ఉన్న యీ ప్రదేశంలో మునా శిబిరంవద్ద చైనా వారు తమ గస్తీ కేంద్రాన్ని ఏర్పాటుచేసుకున్నారనీ నేడిక్కడ తెలియవచ్చింది.

లోహిత్ డివిజన్‌లోని వాలాంగ్, సియాంగ్ డివిజన్‌లోని మచుకాలను పునరాక్రమించుకోడానికి భారతదేశము తరపున స్కోటింగ్ కార్యక్రమాలు సాగుతున్నాయని నేడు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

మునా శిబిరంవద్ద చైనా గస్తీ కేంద్రాన్ని గురించి బోందరు గ్రామస్థులు బోందిలాకు వచ్చి తెలిపారట. ఈ గస్తీ కేంద్రంలో 40-50మంది చైనా సైనికులు నిలువబడ్డారని కూడా వారు చెప్పారు.

భారత పౌర సిబ్బంది బోందిలాకు వచ్చినట్లు చైనావారికి తెలుసునని తాయి మునా శిబిరంవద్ద గస్తీ కేంద్రం ఉంచుకున్నట్లు భారతవారి కారులకు తెలుపవలదని చైనా సైనికాధికారులు తమను అడిగారని కూడా బోందిలా వచ్చిన గ్రామస్తులు తెలుపుతున్నారు.

బుధవారంనాడు 800మంది భారత సైనికుల్ని అప్పజెప్పవలసి ఉన్న దిరాంగ్ జాంగ్ వద్ద చైనా సేనలు భారీసంఖ్యలోనే ఉన్నట్లుకూడా యీ గ్రామస్థులు చెప్పారు.

నేఫాలో చైనావారు భారతదేశం పోయిన ప్రాంతాలన్నింటా భారత సిబ్బంది తిరిగి చేరుకొని పౌరపాలన ఏర్పాటు చేస్తున్నది.

బోందిలాకు నిన్నటి భారత పౌర సిబ్బంది చేరింది. బోందిలాను ఏ పరిస్థితిలో ఉంచి చైనావారు ఉపసంహరించుకున్నారో యింకా వరకూ వివరాలు తెలియరాలేదు.

కొంత మంది కొండ జాతులవారు తేజ్‌పూర్ నుండి బోందిలాకు తిరిగి చేరుకుంటున్నారని తెలుస్తున్నది.

లడక్ పరిస్థితిలో మార్పేమీ లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.

న్యూఢిల్లీలోని కాత్కాలిక అస్ట్రేలియా హైకమీషనర్ నేడు విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూను కలిశారు ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి విదేశాంగ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాళ్‌తో చర్చలు జరిపారు.

సింహళ ప్రత్యేక రాయబారి

సింహళ ప్రభుత్వం నుండి వచ్చిన ప్రత్యేక రాయబారి పీరిస్ నేడు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. కె. దేశాయితో కూడా చర్చలు జరిపాడు. శ్రీ ఆర్. కె. నెహ్రూతో ఆయనకు విందునిచ్చారు కూడా.

పీరిస్ రేపు ఉదయము రంగూన్ మీదుగా పెకింగ్‌కు బయలుదేరుతాడు. ఆతడు డిసెంబర్ 21వ పెకింగ్ చేరతడుకుంటున్నారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో జనవరి 2వ వారంలోగాని న్యూఢిల్లీ రాదని తెలుస్తున్నది.

రిజర్వు అడవుల్లో జీడి మామిడి యూక్లిప్టస్ పెంపకం

హైద్రాబాద్, డిసెం 16

ఆరు రిజర్వు అడవులలో 1155 ఎకరాలందు జీడిమామిడి మరియు యూక్లిప్టస్ చెట్లు పెంచబడుతున్నవని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవ రెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. ఈ చెట్లు కృష్ణాజిల్లాలోని తిరువూరు తాలూకాలో నాటబడగా ఇందు ముప్పది నుండి 40 శాతం చెట్లు బతికినవి. ఈ చెట్లు నాటడానికై ఎకరానికి రు. 28 నుండి రు. 180వరకు ఖర్చుఅయింది.

ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం సీట్లు కాంగ్రెసువారి వశం

ఎల్లారెడ్డి, డిసెం 17

ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో మొత్తం సీట్లకు కాంగ్రెసు సంస్థకు చెందిన అభ్యర్థులు నెగ్గినారనీ ఈసమస్యలో ఎవరికీ పబ్లికన్ పార్టీతో సంబంధము లేదనీ, శామారెడ్డి యం. యల్.ఏ. శ్రీ వెంకట్రామరెడ్డి తెలుపుతున్నారు.

రిటైంచి అయినవారికి పి.ఎఫ్ మొత్తం చెల్లింపు

నమ్మెలు, లాకవుట్ల వల్ల నిరుద్యోగిగా ఉంటే అడ్వాన్సులిచ్చేట్లుగా కూడా నిబంధనల సవరణ

బొంబాయి, డిసెం 17

ప్రావిడెంటు ఫండ్ పథకం క్రింద ఉన్న ఉద్యోగులందరూ యికపై రిటైరుమెంటు సందర్భములో కూడా తమ ఖాతాకు జమఅయిఉన్న మొత్తాన్ని పూర్తిగా పొందడానికి అర్హులు కాగలరు. ఇప్పటివరకూ యీ సౌకర్యం రిటైరైతేనే, పనిచేయలేని అసమర్థ స్థితి ఏర్పడితేనే, మరో దేశానికి వలస వెళ్ళితేనే మాత్రమే వర్తించేది.

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండ్ పథకానికి కేంద్ర ప్రభుత్వంతెచ్చిన కొన్ని మార్పులవల్ల యికపై యీ సౌకర్యం రిటైంచి అయ్యేవారికి కూడా వర్తిస్తుంది.

మూడు ఉమ్మడి రిటైరుమెంటు జరిగితే పి.ఎఫ్. మొత్తము అంతా వెంటనే చెల్లించబడాలి వ్యక్తిగత రిటైరుమెంటయితే ఆ వ్యక్తికి ఆరు నెలలలోగా మరో జీవనోపాధి దొరకకపోతే చెల్లించబడాలి. రిటైరుమెంటుకుగాను నష్టపరిహారము పొందిన వారికికూడా యీ పి.ఎఫ్. చెల్లింపు నిబంధన వర్తిస్తుంది. అయితే ఆరునెలల తర్వాత మాత్రమే వారి దరఖాస్తులు పరిశీలింపబడుతాయి

పి.ఎఫ్. నిబంధనలకు తేబడిన సవరణల ప్రకారము యిప్పుడు ఎవరైనా అక్రమమని ప్రకటింపబడనిసమ్మెలు లాకవుట్లవల్ల 60 దినాలకుపైగా నష్టపరిహారము లేకుండా నిరుద్యోగిగా వుండేవజాన ఆతని పి.ఎఫ్. నుండి ఒకసారిగాని అంతకన్నఎక్కువ వర్యాయాలుగాని అడ్వాన్సులు ఇవ్వడానికి ప్రావిడెంటు ఫండ్ కమీషనరుకు అధికారాలు ఇవ్వబడ్డాయి. ఈ అడ్వాన్సుల్ని తిరిగి పట్టుకోరు. అయితే యీ అడ్వాన్సుల మొత్తం ఆ ఉద్యోగి పి.ఎఫ్.కు కట్టిన మొత్తములోనుండి మించరాదు. అడ్వాన్సులు యిచ్చేముందు ఆ ఉద్యోగికి యజమాని నష్టపరిహారమేగాక ఇవ్వబోవకములేనప్రదేశపరుచుకోవాలి.

సెనెగల్ అసెంబ్లీలో సేనల ప్రవేశం

అభిశంసన తీర్మానంపై ఓటు చేయబోతున్న ప్రతినిధుల తరలింపేత

డాకర్, డిసెం 17

సెనెగల్ రిపబ్లిక్ ప్రధాని మామదౌదియా ఉత్తర్వుంపై పోలీసు దళాలు సైనికదళాలు నేడు జాతీయ అసెంబ్లీభవనంలో ప్రవేశించి భవనాన్ని స్వాధీనపరుచుకున్నాయి.

ప్రభుత్వంపై అభిశంసన తీర్మానానికి ఓటింగు పన్నాహములో ఉండగా ప్రతినిధులను సేనలు చుట్టుముట్టి బైటికి తరిమాయి కూడా. కొందరు ప్రతినిధులు అరెస్టయినట్లు కూడా తెలుస్తున్నది.

ప్రధాని ఉత్తర్వుంపై సెనెగల్‌లో అధికారపూర్వకముగా సెన్సార్‌షిప్ విధించబడింది. విదేశాలకు టెలిఫోను సంభాషణలు కూడా నిలిపివేయబడ్డాయి.

అనంతరం అసెంబ్లీభవనము నుండి వెళ్ళిపోయిన ప్రతినిధులంతా సెనెగల్ అసెంబ్లీ అధ్యక్షుడు పామిసగ్యూయేతనలో ప్రత్యేకముగా సమావేశమై మామదౌదియా ప్రభుత్వంపై అభిశంసన తీర్మానాన్ని ఆమోదించారు.

పోలీసు కాల్పులకు ఇద్దరి మృతి

కలకత్తా డిసెం 17

మూన్షిదాబాద్ జిల్లాలోని రఘునాథ గంజ్ పోలీసు స్టేషన్ క్రింది ఒక గ్రామంలో నిన్న పొలాల్లో పనిచేస్తున్న వర్గాల వారు పోరాడుకుంటున్న సమయంలో సంభవించిన సంఘర్షణలో పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు చనిపోయారు.

పోలీసులు రెండు పక్షాల వారిని వర్తబోగా వారు వారిలు ఇతరాయుధాలతో పోలీసులపై తిరగబడ్డారట. అప్పుడు పోలీసులు కాల్పులు జరపగా ఒకరు తక్షణమే మరణించారు, మరొకరు ఆసుపత్రిలో మరణించారు.

'గౌతమ జయంతి' జలప్రవేశోత్సవం

వాగసాని, డిసెం 17

మిటురువిని కోళా నిర్మాణ కేంద్రములో జయంతి షిప్పింగ్ కార్పొరేషన్ తరపున తయారైన "గౌతమ జయంతి" పేరుగల నౌకను నేడు జపానులో నిజాంరాజ్యపు తరఫున ప్రతినిధి వారిలాల్జీమెహరోత్రా జలప్రవేశోత్సవం జరిపారు.

భారతదేశము మొత్తం జయంతి షిప్పింగ్ కంపెనీ తరపున జపాన్‌లో నిర్మించిన 8 నౌకల్లో యిది రెండోది. ఈ నౌక 12250 టన్నులది; పొడవు 191.11 మీటరు.

దేశీయ ఓషధులపై పరిశోధన ప్రయోగాలు

సమీకృత విధానంపై కేంద్రఆరోగ్యమంత్రిణి సూచన

న్యూఢిల్లీ, డిసెం 17

దేశీయ ఓషధులగూర్చి పరిశోధనలం రువడంలో సమీకృతపద్ధతిఅమలు పరచబడుతుందని కేంద్రఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ఇచ్చట తెలిపారు.

భారతీయ వైద్యపరిశోధనాసమితి శాస్త్రీయసంప్రదాయాల కమిటీల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ సుశీలానయ్యర్ దేశీయ ఓషధుల ఉపయోగాన్ని గూర్చి తులుత అనువగు పరిశోధనా క్షేత్రాలలో వివిధ ప్రయోగాలు చేయబడాలని అందుకై తగువ్యవస్థను ఏర్పరచవలసి ఉన్నదని అన్నారు.

ఈ వైద్యపరిశోధనలు ప్రయోగాలను ఆయుర్వేద పరిశోధనా కేంద్ర సంస్థ చేపట్టగలదు ఇందుకు వలసిన ద్రవ్యం ప్రత్యేకింపబడుతుంది గూడా.

భారత యుద్ధఖైదీలకు ఆహార పప్పు పార్శిళ్లు

న్యూఢిల్లీ, డిసెం 17

చైనా నిర్బంధంలోగల భారత యుద్ధ ఖైదీలకై భారత రెడ్‌క్రాస్ సంస్థ 2 వేల ఆహారపు పార్శిళ్ళను అదేసంఖ్యలో ఉన్నివస్త్రాల పార్శిళ్ళను పంపుతున్నది. ఈ పార్శిళ్ళు కెమెంగ్ డివిజన్‌లోగల చారాంగ్ జోంగ్‌వద్ద చైనా రెడ్‌క్రాస్‌సొసైటి ప్రతినిధులకు బుధవారం అందజేయబడుతవి. ఆనాడు చైనా రెడ్‌క్రాస్ సంస్థ 860 మంది భారత యుద్ధఖైదీల అప్పగిస్తుంది.

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టొరేటు సిబ్బంది సాంస్కృతిక సంఘం

తృతీయ వార్షికోత్సవం

హైదరాబాద్, డిసెం 17

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది సాంస్కృతిక సంఘ తృతీయ వార్షికోత్సవం ఈనెల 11వ తేదీన విద్యాశాఖ డైరెక్టరేట్‌లో విద్యాశాఖ జాయింటు డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లెయ్య అధ్యక్షతన జరిగినది. డా॥ వి. వి. రామనరావు (డి.వి.ఐ.) విద్యాశాఖ రిటైర్డు డైరెక్టర్లు శ్రీ డి. ఎస్. రెడ్డి, డా. ఎస్. రాంలాల్ ప్రభృతుల (ఛాయా) చిత్రాలను ఆవిష్కరించారు. అనంతరము సాంస్కృతిక సంఘసభ్యులు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచించిన దంత వేదాంతం అనే తెలుగు నాటకాన్ని ప్రదర్శించారు. సంఘ కార్యదర్శి శ్రీ వి. రామచంద్రి విశ్వ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మద్యనిషేధ సమస్యపై విడిగా నిర్ణయాలు

రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వాలు తీసుకోజాలవు

బెంగ్లూర్, డిసెం 17

మద్యనిషేధాన్ని రద్దుపరచేవిషయమై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఎట్టి నిర్ణయాన్ని తీసుకోలేదని, ఇదిప్రధానమయిన అంశం కావున కేంద్ర ప్రభుత్వము మరియు కాంగ్రెసు కార్యవర్గాన్ని సంప్రదించనిది ఏ రాష్ట్ర ప్రభుత్వము విడిగా నిర్ణయాన్ని తీసుకోజాలదని అఖిలభారత కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి అగన్నాథరావు చంద్రకి యిక్కడ తెలిపారు. అయితే కాంగ్రెసు కమిటీలు మద్యనిషేధ సమస్యను చర్చించడంలో ఎట్టి అభ్యంతరం ఉండబోదని వీరు తెలిపారు.

లాసాలోని భారత కాన్సుల్ జనరల్

గాంగ్‌టక్, డిసెం 17

లాసాలోని ఇండియన్ కాన్సుల్ జనరల్ శ్రీ అరవింద్ దేవులాసామంచి గాంగ్‌టక్‌కు యీ నెల 12న బయలుదేరినప్పటికి ఆయన నిన్నటివరకుఇక్కడికి చేరలేదు. శ్రీ దేవ్ మొన్నటికే యిక్కడికి చేరవలసి వున్నది.

కరీంనగర్ జిల్లా యువజన సాంస్కృతిక సమితి

కరీంనగర్, డిసెం 17

దేశరక్షణనిధి సహాయార్థం. కరీంనగరంజిల్లాలో, జిల్లా శాసనసభ్యులు, కాంగ్రెస్ యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ జువ్వాడి నర్సింగరావు అధ్యక్షతన యువజన సాంస్కృతిక సమితిఒకటి ఏర్పాటు చేయబడినది. ఈ సంస్థ సభ్యులతో ఒక కార్యవర్గము కూడా యేర్పాటుఅయింది.

ఉపాధ్యక్షులు వి. నారాయణరెడ్డి, ప్రధానకార్యదర్శి: ఎస్. సత్యనారాయణ రావు, కార్యనిర్వాహక కార్యదర్శి: బి. వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి: కె. రాజారెడ్డి, సహాయకార్యదర్శి: ఆర్. ఎస్. మైసరాజు, కోశాధికారి: గారిశెట్టి తిరుపతి.

శుభకృత్ సం॥ మార్గశిర బ॥ పంచమి
ప 8-1 పూ ఫ ప 3-4
రా వ 11-7 మొ: 12-54 వరకు
(శాలివాహన శకము: 87-8-1884)
18-12-1962 మంగళ వారము

"సుజనసంగతి కృత్యంబు
కు జమం దైన దాన
నిర్మలుండ యైయుండు
గాన వినుము శూద్ర
జాతి భూదేవకుటుంబ
గాదె యిహము బరము
ను బడయుట
మహితవృత్తి."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
18 డిశంబరు 1962
మంగళ వారము

శ్రీ మొరార్జి ఉద్ఘాటన

(0)

రెండు రోజుల క్రిందట హైదరాబాదు నగరములో రాష్ట్ర శాసనసభ, శాసనమండలి యందలి కాంగ్రెసు సభ్యుల సమావేశములో కేంద్రమంత్రి శ్రీ మొరార్జి దేశాయిగారు ఉపన్యసించినారు. ఈ సమావేశములో మనరాష్ట్రమునుండి పార్లమెంటుకు యెన్నికయిన కాంగ్రెసు సభ్యులు గూడపాల్గొనినారు. శ్రీ మొరార్జి దేశాయి తమ ఉపన్యాసములో ఉద్ఘాటించిన రెండు ముఖ్యమైన విషయాలను మనము జాగ్రత్తగా గమనించవలసియున్నది. ఇది వరకు కమ్యూనిస్టు చైనా శాంతి ప్రవచనాలను నమ్మి మోసపోయినామనియు, తత్ఫలితముగా భారతదేశము దురాక్రమణకు గురియై అవమానము పాలైనదనియు అందుచేత యిక కమ్యూనిస్టు చైనా మాటలను యెన్నటికినివిశ్వసించలేమనియు వారు గట్టిగా చెప్పినారు. ఈ దృఢ నిశ్చయము చాల ముఖ్యమైనది; యెందుకనగా కమ్యూనిస్టు చైనా శాంతి ప్రతిపాదనలను నమ్మి తిరిగి మరొకమారు మన దేశము మోసపోగూడదని భారత ప్రజల దృఢాభిప్రాయమై యున్నది. కమ్యూనిస్టుచైనాను విశ్వసించుట యన్న ప్రశ్నే లేదని, మనరక్షణ సన్నాహాలు నిర్విఘ్నముగా కొనసాగగలవని శ్రీ మొరార్జి దేశాయిగారు చేసిన స్పష్టమైన ప్రకటన ప్రజలకు మరింత ఉత్సాహాన్ని కలిగించగలదు.

శ్రీ మొరార్జి ఉపన్యాసములోని మరొక ప్రధానమైన విషయము భారత కామరేడులకు సంబంధించినది. ప్రజల జాతీయ భావాలకు అనుగుణంగా చివరి క్షణంలో కమ్యూనిస్టుపార్టీ ఆమోదించిన తీర్మానాన్ని, కమ్యూనిస్టులు యిచ్చిన హామీలను విశ్వసించకుండా ఉండకపోయినప్పటికిని జాతీయ రక్షణ కార్యక్రమాలలోను, సంఘాలలోను కమ్యూనిస్టులను చేర్చుకొనుట మాత్రము జరుగదని శ్రీ మొరార్జి వెల్లడిచేసినారు. ఇది అత్యంత సముచితమైన, వివేకవంతమైన, దేశప్రయోజనాలకు అవసరమైన నిర్ణయమని చెప్పవచ్చును. ఇట్టి ఉద్దేశానికి శ్రీ మొరార్జి చూపిన కారణము గూడ మిక్కిలి సమంజసముగా నున్నది; ఇప్పుడు దేశభక్తిని తెచ్చిపెట్టుకొన్న కామరేడులు తమ పార్టీలోని పెకింగు భక్తులను వారిచైనాభక్తిని ఖండించడములేదు; వారిమీద యింతవరకు యెట్టిచర్యను తీసుకొనలేదు. అంతేగాక పెకింగు భక్తులను ప్రభుత్వము అరెస్టు చేసి సందుకు యీ దేశభక్తిని తెచ్చిపెట్టుకొన్న కామరేడులు విరసనప్రకటనలు చేయుచున్నారు. ఈ పెకింగు భక్తుల అరెస్టులకు వ్యతిరేకంగా గురుపీఠము మాస్కోనుండి సైతము అసమ్మతి ప్రకటనలు వెలువడినవి. ఈ కారణాలన్నింటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు శ్రీ మొరార్జి ఉద్ఘాటన నూటికినూరుపాళ్లు సమర్థనీయము కాగలదు.

ఉపాధ్యాయుల తబాదిలాలు

ఇటీవల రాష్ట్ర శాసనసభలో యెప్పుడుపడితేఅప్పుడు, విద్యాసంవత్సరము మధ్య భాగములోను ఉపాధ్యాయులను ఒకచోటునుండి మరొకచోటికి తబాదిలా చేయడము మంచిదికాదని జిల్లా పరిషత్తులకు సూచించినట్లు ప్రణాళికాశాఖా మంత్రి తెలివినారు. ఈ విషయములో ఉపాధ్యాయుల యిబ్బందులను గురించి యిక్కట్టులను గురించి రోజుకుయెన్నో వార్తలు అందుచున్నవి. ఇంతకుముందు మేము యీవిషయాన్ని ప్రభుత్వముదృష్టికి తీసుకవచ్చుట జరిగినది. ప్రభుత్వ విద్యాశాఖ యాజమాన్యమునుండి జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల ఆధ్వర్యములోనికి పాఠశాలలు మార్చబడినప్పటినుండి యిష్టము వచ్చినట్లు ఉపాధ్యాయులను బదిలీచేయుచున్నట్లు చెప్పబడుచున్నది. ఇందులో రాజకీయ కారణాలు, ముఠా తగవులు ఆధిక్యువహించుట నిజముగా దురదృష్టకరము. తక్కువ జీతాలతో యిప్పటికే నికృష్టమైన పరిస్థితులలోనున్న ఉపాధ్యాయులను అవస్థల పాలుజేయడము యెంత మాత్రము న్యాయముకాదు. హఠాత్తుగా; సంవత్సరము మధ్యభాగములో తబాదిలాచేయడమువలన ఉపాధ్యాయులు అనేకమైనకష్టాలను యెదుర్కొనవలసియుండగలదు. అందుచేత ప్రభుత్వము ప్రత్యేకించి జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల పెద్దలు యీ విషయాలను గమనించి ఉపాధ్యాయులకు వీలయినన్ని సౌకర్యాలను కలిగించగలరని ఆశించుచున్నాము.

పడకాపూర్‌లో పూర్తికుటుంబం హత్య

మూడువేలు జరిగినా ఇంకా నేరస్తులు పట్టుబడలేదు

హైదరాబాద్, డిసెం 17

కరీంనగర్ జిల్లా మల్లాపూర్ తాలూకా పడకాపూర్ గ్రామంలో సెప్టెంబర్ 6వతేదీన అయిదు గురు సభ్యులుగల కుటుంబ యావత్తు హత్యకేయ బడటంపై దర్యాప్తు సాగించడానికి హైదరాబాద్ నుండి స్పెషల్ బ్రాంచి పోలీసు పంపబడినదని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి తెలిపారు.

ఈహత్య ఉద్దేశం దోపిడి కొరకేనని తలచబడుతున్నదని నేరస్తులను పట్టుకోడానికి ఇంతవరకు జరిగిన ప్రయత్నం ఫలితంతలేదని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

జె. పుల్లారెడ్డి (యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్) హత్యోదంతాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ ఈ హత్యవల్ల ఆగ్రామంలో భయాందోళనలు ప్రజలలో పెరిగినవన్నారు. హత్యచేసిన వారు నూరు తులాల బంగారాన్ని మూడువేలనగదును అపహరించుకొని వెళ్ళారు.

దేశంలో చేపల పరిశ్రమ అభివృద్ధి

కేంద్ర మత్స్యపరిశ్రమలబోర్డు సమావేశంలో శ్రీపాటిల్ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెం 17

ఇండియాకు ఎంతో నిధివైనవి ఎంతో కోస్తావుందని, శతాబ్దాలుగా ఈ కోస్తావెంట దొరుకుతున్న చేపల పరిమాణాన్నిబట్టి చూస్తే చేపల ఉత్పత్తిని ఇంకా అధికంగా పెంచడానికి అవకాశముందని స్పష్టంకాగలదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ ఈ మత్స్య ఇక్కడ కేంద్రమత్స్య పరిశ్రమబోర్డు మూడవ సమావేశాన్ని ప్రారంభించినప్పుడు పేర్కొన్నారు.

కోస్తావెంట చేపలపట్టడమే కాకుండా దేశంలోఉన్న అనేక నదులు, సరుసులూ, నదులూ, రిజర్వాయరులలో కూడా ఇతరరకాల చేపలసేకం భారీ పరిమాణంలో పట్టడానికి అవకాశాలున్నది అరవీరు తమప్రసంగంలో తెలిపారు వారుతమప్రసంగంలో ఇంకా ఇలా సూచించారు:-

చేపలు చాలా సుపోషకమైన ఆహారం మనవాళ్లాలో కనీసం సగం మందికైనా సరిపడ చేపలు లభించాలంటే, ఏటా సుమారు 20 లక్షల టన్నుల చేపలను పట్టుకోవలసి వుంటుంది. రెండవప్రణాళికలో చేపల ఉత్పత్తికి నిర్ణయించిన లక్ష్యం 14 టన్నులు మాత్రమే. అయితేఇందులో సుమారు 12.8 లక్షల టన్నులు మాత్రమే మనం ఉత్పత్తిచేయగలిగాం. మూడవ ప్రణాళికలో 18 లక్షల టన్నులు లక్ష్యంగా నిర్ణయించబడింది. తులక్ష్యాన్ని పూర్తిగా సాధించినా, అదికూడా మనవవసరాలకు పూర్తిగా చాలదు.

మూడో ప్రణాళికలో మత్స్య పరిశ్రమల అభివృద్ధి పథకాలకుగాను రు. 28.64 కోట్లు ఖర్చుచేటాయించబడింది. ఇందులో రు.21.92 కోట్లు రాష్ట్రపథకాలకూ రూ. 6.72 కేంద్ర పథకాలకూ ప్రత్యేకించబడింది.

దేశంలో మత్స్యపరిశ్రమఅభివృద్ధి పరచడానికి, అధునిక యంత్రాలూ, పరికరాలూ చాలా అవసరం. చేపల వేటలో ఉపయోగించే పడవలను యంత్రాలతో నటపడంకోసం అవసరైన డీసెల్ ఇంజన్లను పరఫరా చేయాలి. ఈ విషయంలో ఎలాంటి కొరత ఏర్పడకుండా చూడడానికి కేంద్ర ప్రభుత్వం సర్వశక్తులా కృషి చేస్తోంది. విదేశ కంపెనీలసహాయంతో ఇలాంటిడిసెల్ ఇంజన్లను ఉత్పత్తి చేయడానికి భారతీయ కంపెనీలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగింది. 1958 సంవత్సరం ఆఖరువాటికి దేశములో అనేకఇంజన్లు తయారౌతాయని అనుకుంటున్నాం. యస్ వరపతితో జపాన్ మంచి 4 వందల పైచిలుకు ఇంజన్లు దిగుమతిచేస్తున్నాము. మరో రెండు వందల ఇంజన్లు యుగోస్లావియా నుంచి తెప్పిస్తున్నాము.

చేపల వలలు మొదలయిన వాటికి కావలసిన సింతటిక్ ఫైబర్ దారాలను ఉత్పత్తి చేయడానికి బొంబాయిలోని ఒక కంపెనీ ఇదివరకే ఉత్పత్తిచేయడం ప్రారంభించింది. ఈదారాలఉత్పత్తి మరో కర్మాగారానికికూడా లైసెన్సు ఇవ్వబడుతోంది. దేశంలోతట్టులో వున్న నీటి వనరులలో చేపల పరిశ్రమను పెంపొందించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోంది. ఆహార వ్యవసాయ సంస్థ పంపిన ఒక రవ్యన్ నిపుణుని సహాయముతో పెద్దపెద్ద రిజర్వాయారులలో వుండే లోతు నీటిలో చేపలు పట్టే కార్యకలాపాలను పరిశ్రమను అభివృద్ధి పరచడానికి కృషి జరుగుతోంది. హిరాకుడ్ రిజర్వాయరులోనూ, నిజామ్‌సాగర్ లోనూఇప్పుడు ఈ కృషి ప్రయత్నం జరుగుతోంది.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి విషయములో రైతవారి శ్రేయస్సును మనం ముఖ్యంగా గమనించవలసి వుంటుంది. రైతవారి సహకార సంఘాలను యేర్పాటుచేసి వారికి అవసరమయిన ప్రోత్సాహం, సౌకర్యాలూ కల్పించడానికి కృషి చేస్తున్నాము.

చేపల అమ్మకం, చేపలను చెడిపోకుండా నిల్వ చేయడము మొదలయిన ముఖ్య విషయాలను గురించి కూడా మనం పరిశీలనచేయవలసి వుంది.

భారతీయ మత్స్యపరిశ్రమలకార్పొరేషనను నెలకొల్పాలన్న ప్రతిపాదనను ఈ సమావేశంలో మీరు చర్చించబోతున్నారు. స్వదేశావసరాలను తీర్చడానికి, ఎగుమతినిమిత్తమూ చేపలను యింకా విరివిగా పట్టడానికి సర్వతోముఖంగా కృషి చేయడము అవసరమన్న ఉద్దేశంతోనే, ఈ ప్రతిపాదన చేయడంజరిగింది.

మన యెగుమతిదారులకు తోడ్పడడానికి చేపలతో తయారుచేసే ఆహార పదార్థాల యెగుమతిని పెంచడానికి వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇదివరకే కొన్ని ప్రోత్సాహకచర్యలు తీసుకొన్నది.

యునైటెడ్ స్టేట్సు, జాపాన్ ఆయా సంస్థలు మనదేశములో మత్స్య పరిశ్రమను అభివృద్ధి పరిచే కృషిలో చాలా సహాయం చేస్తున్నాయి. మొదటిసారిగా కేరళలో యేర్పాటైన ఇండియా - నార్వే ప్రాజెక్టు ఈ వదిసంవత్సరాలలోమా చేపినకృషివర్ణనీయమైంది. ఈ ప్రాజెక్టును ఇప్పుడు మైసూరు, మద్రాసు రాష్ట్రాలకు కూడాని విస్తరింపజేయడం జరుగుతోంది. దేశంలో కోస్తావెంట ఉన్న వివిధ రాష్ట్రాలలోనూ వీలయినంత త్వరలో ఈరకం ప్రాజెక్టుల ద్వారా పాంథిక ఆర్థికాభివృద్ధిని సాధించగలమని ఆశిస్తున్నాము.

వైద్యకళాశాలలో పరిశోధనా యూనిట్లు

న్యూఢిల్లీ, డిసెం 17

కొన్ని నిర్దిష్ట వైద్యకళాశాలలో పరిశోధనా యూనిట్లు ఏర్పరచడానికి భారత వైద్యపరిశోధనా మండలి నిర్ణయించింది. పోల్టు సర్వే మరియు ప్లానింగ్ కమిటీ సిఫారసుపై వైద్య పరిశోధనలో సమన్వయ విధానాన్ని రూపొందించుటకు ఈ యూనిట్లు ఏర్పరచబడుతున్నవి.

గుర్రపు పందెములపై ఆదాయం

శాసనసభలో ఆర్థికమంత్రి వివరణ

హైదరాబాదు, డిసెం 17

మనరాష్ట్రంలో గుర్రపు పందెములపై నిషేధించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటిఉదయము రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

ఈ సందర్భంగా వేయబడిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి ఈ సంవత్సరం హైదరాబాదులో జరిగిన వర్షఋతువుగుర్రపు పందెములపై పందెపు వస్తురూపంగా వసూలైన మొత్తం రూ 188611-07 న.పై. అని తెలిపారు. 1961 లో ఈ ఆదాయము రు. 188488-35 న.పై. ఇక రేస్ కోర్సు చూడటానికై ప్రేక్షకులనుండి వసూలు చేయబడే రుసుముపై వేయబడే పన్ను 1961-62 లో రు. 22524-9 న. పై. వచ్చింది

భాగ్యనగరం కుడిఒడ్డున విద్యుత్ కేంద్ర నిర్మాణం

పాటియాల, డిసెం 17

భాగ్యనగరంవద్ద కుడిఒడ్డున విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రస్థాపనకై ఈ దాము పాకెట్టు పరిశీలనతో ఒప్పందాన్ని చేసుకొనేందుకు ఈ వేళాళరులో రవ్యన్ ఇంజనీర్ల బృందము భారతదేశం రానున్నది.

ప్రస్తుతం నంగల్ ప్రాజెక్టుపద్ద విద్యుదుత్పాదక కేంద్రాన్ని నిర్మించేందుకు ముసాయిదాను పరిశీలించుటకు వచ్చిన రవ్యన్ ఇంజనీర్ల బృందము నాయకుడు ఎ. ఎ. శార్లేన్ ఈ సమాచారాన్ని తెలిపాడు

రక్షణకృషిని పెంపొందించే అందుకు చర్యలు

ప్రభుత్వ సిబ్బంది సంఘాల ముందంజ

న్యూఢిల్లీ, డిసెం 17

ఉత్పత్తిని వీలయినంత పెంపొందించి, రక్షణకృషికి దోహదం చేయాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులు ప్రతిజ్ఞ చూశారు.

ప్రభుత్వానికీ, సిబ్బందికీ మధ్య వీలయిన అన్నిమార్గాలలోనూ విశ్వాసాత్మకమయిన సహకారాన్ని పాదించేందుకు తాము అమోదించిన తీర్మానాలద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల ప్రతినిధులు చర్యలు సూచించారు.

ఏ పరిస్థితులలోను ఉత్పత్తికి అంతరాయము కలగదు. మందగించదు. స్వచ్ఛంద మధ్యవర్తిత్వంద్వారానూ, అవసరమయితే, తీర్పుసంఘాల ద్వారానూ వివాదాలు పరిష్కరించబడతాయి. పనివారల లోర్కెలను త్వరితంగా పరిష్కరించేందుకు వీలుగా, కేంద్రంలో కార్మిక పాలకశాఖలో తగుమార్పు చేయాలని సిబ్బంది సంఘాల అభ్యర్థన.

ఏ యంత్రాగారమూ పనిలేకుండా వుండదు. వాటి ఉత్పత్తిశక్తి వృథా చేయబడదు. వాటి నిర్వహణ శాఖలు వీలయినంతగా ఖర్చు తగ్గించి, పొదుపు చేస్తాయి.

వీలయిన సందర్భాలలో, ఉత్పత్తిని పెంపొందించేందుకు అదనపు షిఫ్టులను ఏర్పాటుచేస్తారు. గైర్‌హాజరీని నిరుత్సాహపరుస్తారు, సిబ్బందిపనివేళలను మించి హెచ్చుకాలం పనిచేస్తారు అదివారాలలోనూ, సెలవు దినాలలోనూ పనిచేస్తారు.

ఇప్పుడు కొరతగావున్న సాంకేతిక సిబ్బందిని నిపుణులయిన సిబ్బందినీ యితరశాఖల నుంచి రక్షణకు సంబంధించిన కార్యకలాపాలకు తరలించాలని అభ్యర్థించబడింది. అంతేకాకుండా, ఉమెఠా వారీ పథకాల ద్వారానూ, తదితర శిక్షణ పథకాల ద్వారానూ సాంకేతిక సిబ్బంది, నిపుణులయినసిబ్బంది- వీటిసంఖ్యను పెంపొందింపడానికి చర్యలు తీసుకోవాలి.

ధరల పెరుగుదలను నివారించాలి

సారిశ్రామిక సరుకులు, నిత్యావసర వస్తువులధరలు పెరగకుండా వుండడానికి సాయశక్తులా కృషిచేయాలి. నిత్యావసరవస్తువులు సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చూడడానికి ప్రతి నగరంలోనూ, ప్రతిశాఖలోనూ, విభాగములోనూ వాడకందార్ల సహకార సంఘాలను ఏర్పరచాలని సిబ్బంది సంఘాలు మాచించాయి.

"మాతృభూమి రక్షణకయి తమ శక్తినంతనూ ధారపోస్తామన్న" తమ పూర్వపు ప్రకటనాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రభుత్వోద్యోగుల సంఘాలు ప్రధానమంత్రికి తమపూర్తి వత్తాసును తెలియజేశాయి.

పశ్చిమ బెంగాల్ లెఫ్టి స్లేచర్ కమ్యూనిస్టుపార్టీ

కలకత్తా, డిసెం 17

భారతరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడిన జ్యోతిబాసు గణేశ్ ఘోష్‌ల స్థానే పశ్చిమబెంగాల్ అసెంబ్లీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు సోమ్‌నాథ్ లాహిరిని కార్యాశిక నాయకునిగాను నారాయణ రేను పార్టీ చీఫ్ విప్‌గాను ఎన్నుకున్నారు.

చర్మ పరిశ్రమ సాంకేతిక సంస్థ

హైదరాబాద్, డిసెం 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్మ పరిశ్రమ సాంకేతిక సంస్థను ఏర్పరచే ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య తెలిపారు. ఐతే ఇంకా ఈ సంస్థను ఏ ప్రదేశంలో ఏర్పరచాలో నిర్ణయించబడలేదు.

బియ్యం వడ్ల ధరల నిర్ణయం

త్వరలో ఢిల్లీలో సమావేశం

హైదరాబాద్, డిసెం 17

బియ్యం మరియు వడ్ల ధరల నిర్ణయానికై ఈనెల 19, 20 తేదీలలో ఢిల్లీలో రాష్ట్రమరియు కేంద్ర ప్రభుత్వాల ప్రతినిధులు మరియు మిల్లర్లు వ్యాపారస్తుల ప్రతినిధుల సమావేశం జరుగుతుంది.

వ్యవసాయమంత్రి ఎ. జలరామ రెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ఈ అంశాన్ని వెల్లడి చేశారు. ప్రస్తుత అత్యవసరకాలంలో ధరల అదుపులో ఉంచడానికి రాష్ట్రప్రభుత్వం సమగ్రమైన కార్యక్రమాన్ని సిద్ధంచేసిందని ముమ్మందు ప్రతి సోమవారం ధర పరిస్థితిని సమీక్షిస్తూ ఉండగలదని వీరు చెప్పారు.

శ్రీ జి. సూర్యనారాయణ (కాంగ్రెస్) ప్రతిపాదనపై వ్యవసాయ మంత్రి పైవిధంగా తెలిపారు.

ఒక్క మిరపకాయలు చింతపండు మినహా మిగతా అవసర సరుకులధరలు తగ్గుముఖంలోనే ఉన్నాయని మంత్రిఅన్నారు. వివిధ వాణిజ్య వ్యాపార సంస్థలు వ్యయంగా ధరల అదుపులో పెట్టడానికి అంగీకరించాయని ప్రభుత్వం ఈ స్వచ్ఛంద విధానము ఎంతవరకు ఫలప్రదం కాగలదో చూడగలదని చెప్పారు వీరు.

ఒడెస్సాలో భారత దేశపు కాన్సులేట్ కార్యాలయం

మాస్కో, డిసెం 17

ఒడెస్సాలో భారత రిపబ్లిక్ కాన్సులేట్ కార్యాలయాన్ని నెలకొల్పడం యీ రెండు మిత్రదేశాలమధ్య ఆర్థిక సంబంధాలను అభివృద్ధి చేయడంలో ఒక ముఖ్య తార్కణ.

ఒడెస్సాను సందర్శిస్తున్న భారతీయుల సంఖ్య ఎక్కువవుతుంది. భారతీయ సరకులలో చాలా సరకులు యీ రేవుకు వస్తున్నాయి. ప్రస్తుతం ఒడెస్సాకూ భారతదేశపు రేవులకూ మధ్య నౌకా రవాణా కొనసాగుతూంది. ఈ రవాణాను మూడు భారతీయ కంపెనీలు నిర్వహిస్తున్నాయి. ఇందుకుఇదులుగా నల్లసముద్రంనౌకా రవాణాకు చెందిన నౌకలు భారతీయ రేవులకువెళ్ళి అక్కడినుండి సరుకులు తీసుకువస్తున్నాయి.

భారతదేశపు కాన్సుల్ శ్రీ పి. హెచ్. దేశాయ్, ఒడెస్సాకు వచ్చాక పత్రికా విలేఖరులతో యిలాఅన్నారు: ఈ కాన్సులేట్ కార్యాలయం ఫలప్రదముగా పనిచేయడానికి సాయశక్తులా ప్రయత్నిస్తాను. దీని కార్యకలాపాలు, సోవియట్-భారతదేశాల మధ్య ఆర్థిక సంబంధాల అభివృద్ధికి దోహదం చేస్తాయి.

దురాక్రమణ ప్రతిఘటనకు ఇండియా దృఢనిశ్చయం

తగునంకల్పబలం వనరులు ఇండియాకున్నవని వాషింగ్టన్ పోస్టు వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెం 17

చైనా దురాక్రమణపై "వాషింగ్‌టన్ పోస్టు" సంపాదకీయంప్రకారం, చైనాతో పోరాటంలో శాంతిమంగా విజయాన్ని సాధించగల సంకల్పబలం, వనరులు ఇండియాకు వున్నాయని అభిప్రాయం వెలిబుచ్చింది.

ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది ప్రధానమంత్రి నెహ్రూ చైనా శాంతి ప్రతిపాదనలను తిరస్కరించి, సరిహద్దు వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించాలని సూచించారు. చైనీయులు బహుశా ఈ మాటనను నిరాకరిస్తారు. అయితే తనూచనవల్ల సందిగ్ధంగావున్న కొన్ని అంశాలు స్పష్టపడతాయి. ఇండియాకు చైనాకు మధ్య సరిహద్దు విషయమై తాముచేస్తున్న నిర్వచనంలో చైనీయులకు నిజంగా నమ్మిక వున్నట్లయితే వారికి యీ వివాదాన్ని న్యాయస్థానానికి విచారణ నిమిత్తం నివేదించడానికి అభ్యంతరం వుండకూడదు. వారిలా చేయడానికి అనమ్మతి తెలిపినట్లయితే వారి దృష్టిలోనే వారి వాదం అసమర్థనీయమని స్పష్టమవుతుంది. లేదా వారికిప్పటికన్నా పెద్ద ఆశయాలే ఏవో వున్నాయని అనుకోవలసి ఉంటుంది.

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలు చాలా తెలివిగా తయారుచేయబడ్డాయి. వీటిని అంగీకరిస్తే చైనా ఇంతవరకూ తమవిగా ఎప్పుడూ చెప్పుకొని ప్రాంతాలు మాత్రమే భారతదేశానికి తిరిగివస్తాయి. కాగా, లడఖ్‌లోని మనవిశాల ప్రాంతాలచేకం చైనా ఆధీనంలో మిగిలిపోతాయి. ఇలాంటప్పుడు యీ ప్రతిపాదనలను భారత ప్రభుత్వం నిరాకరించిందంటే ఆశ్చర్యమేమీ లేదు.

యుద్ధం తీవ్రంగా కొనసాగితే ఇండియా అనేకచిక్కులను ఎదుర్కొనవలసి వుంటుందన్నమాటనిజమే. కాని అటు చైనీయులకు ఎన్నో నష్టాన్యలేర్పడతాయి. ఏది ఎమైనా చైనీయుల ప్రతిపాదనలకు తాము తలఒగ్గితే శాశ్వతంగా చిక్కు తీరిపోతుందని ఇండియా భావించడానికి వీలులేదు. చైనా సామ్రాజ్య విస్తరణ తత్వాన్ని భారతదేశం కలకాలం ప్రతిఘటిస్తూ వుండవలసిందే. ఇందుకు నివారణోపాయం అంటూలేదు. నేడు ఇండియా వెదుర్కొంటున్న సమస్య పోరు సాగించడమా? లేదా? అన్నదికాదు. పోరాటాన్ని జయప్రదంగా సాగించాలా, లేక అరగొరగా సాగించాలా అన్నదే యీ సమస్య.

రక్షణనిధి సేకరణకు నాటక ప్రదర్శనం

హైదరాబాద్, డిసెం 17

ఉస్మానియా యూనివర్సిటీ డ్రమెటిక్ క్లబ్ పక్షులు రక్షణనిధి సేకరణ నిమిత్తం గత శుక్రవారమువాడు రవీంద్రభారతిలో అమెరికన్ టాన్సి (కుటుంబజీవితం) ప్రదర్శించారు. ఈ ప్రదర్శనానికి హాజరైన ప్రముఖులలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. యం. శ్రీ నగేష్, దంపతులు ఉస్మానియా, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు డా॥ డి. ఎస్. రెడ్డి, డా॥ ఎస్. గోవిందరాజులు నాయుడు ప్రభృతులు కలరు.

కార్నివాల్

స్టేట్ టీచర్సు, యూనియన్ నిజాం ప్రదాదుళాళ అధ్వర్యాన రక్షణనిధి సేకరణ నిమిత్తం ఒకకార్నివాల్ నల్లగుట్ట గరల్స్ హైస్కూలులో నిర్వహించబడినది. కార్నివాల్ ద్వారా వచ్చిన 3 వందల రూపాయలు రక్షణ నిధికి జమకట్టబడ్డాయి.

ఢిల్లీలో ఘంటసాల గానకచ్చేరీ

దక్షిణభారత నటీనట సమాఖ్య ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, డిసెం 17

దక్షిణ

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

డిసెంబర్ 19 బుధవారం

ఉ: 6-30 సుప్రభాతం, (విజయవాడ నుండి రిలే), 6-35 శాస్త్రీయ సంగీతం వివరణ, 6-45 భక్తిరంజని: శ్రీరంగ గద్యము కృష్ణాష్టకం, 7-00 తెలుగు వార్తలు, 7-15 నేటి విశేషం, 7-30 సంగీత శిక్షణ, 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ బహార్, 7-45 అబ్దుల్ బాసిత్ ఆస్టే: ఖయాల్, 8-00 అం-వార్తలు, 8-15 హిం-వార్తలు, 8-30 ఎస్. మంజులం, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, స్త్రీలకార్యక్రమం, 1-30 అంజాదాస్ ఆస్టే: ఖయాల్, 1-50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ బి వరలె, 2-10 ఉ-వార్తలు, 2-20 హైదరాబాద్ బి వరలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోతలకు, 7-00 తెలుగు వార్తలు, 7-15 అదాబ్ వర్తిదాన్: సైఫీలి వర్తిసంగం (హాంకి), 7-30 లోతలు లోరినపాటలు 8-00 వాటిక (విజయవాడనుండి రిలే), 8-30 ప్రసంగం, 8-40 వి. వి. కనకదుర్గ వయోలిన్, 8-55 నేటి అంశం, 9-00 అం-వార్తలు, 9-15 ఉ-వార్తలు, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగం సంగీత్, 10-00 మా విశ్వకర్మ: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (8355 కిలోహెర్జ్)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరలె, 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీ 4990 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వరలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మ: 11-40 హైదరాబాద్ ఎ వరలె, 12-10 ఎస్. పంకజం, 12-30 హైదరాబాద్ ఎ వరలె, 2-00 వాతావరణ సూచన, వి.వి. కనకదుర్గ: వయోలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వరలె, 9-15 శాస్త్రీయ సంగీతము, ఉ. ఎస్. జాలముప్రహ్మాణ్యం, 9-30 హైదరాబాదు ఎ వరలె, 10-00 సంగీతామృతం 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ: 6-30 సుప్రభాతం, తిరుప్పావై: ఎమ్. బాల మురళీ కృష్ణ, పద్మపది: ఎస్. గోపాలరత్నం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని, (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తెలుగు వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-35 వీణ, 8-00 అం-వార్తలు, 8-15 హిం-వార్తలు, 8-30 హైదరాబాద్ వరలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12-10 జానపద గేయాలు, సమర్పణ: గండికోట పార్వతి, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం, (హైదరాబాదునుండి రిలే), 1-50 మడిమాల, విభిన్న ప్రాంతముల సంగీతం, 2-10 తెలుగు వార్తలు, 2-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 గానమధ, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 7-40 విరామ సంగీతం, 7-45 లలిత సంగీతం, 8-00 గోపమ్మ తల్లి జానపద, రచన: డా॥ వి. వి. రామబాధం, 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము, 8-55 నేటి అంశం, 9-00 అం-వార్తలు, 9-15 లలితసంగీతము, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 వీణ, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఇండియాకు వత్తాసు ఇవ్వాలని పాకిస్తాన్‌కు విజ్ఞప్తి

ఇరాన్ పత్రికల వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెం 17

చైనా తెచ్చిపెట్టిన ముప్పును ప్రతిఘటించడంలో ఇండియాకు తోడ్పడవలసిందిగా ఇరాన్ పత్రికలు పాకిస్తాన్‌కు విజ్ఞప్తి చేశాయి. చైనానుంచి ప్రమాదాన్ని అరికట్టే విషయమై పాకిస్తాన్ కొన్ని మిలిటరీ ఒడంబడికలు చేసుకొన్నదన్న విషయాన్ని టెహరాన్ పత్రిక ఒకటి పాకిస్తాన్‌కు గుర్తు చేసింది.

టెహరాన్-ఇ-మర్జుమీ అనే దినపత్రిక "పెకింగ్-అవలురంగు" అనే శీర్షికను సంపాదకీయం వ్రాస్తూ ఇండియా మొదటినుంచీ చైనాతో స్నేహంగా ఉంటూ సమితిలో చైనా తరపున వాదిస్తూ వచ్చినా, పెకింగ్ ఇండియాపై దురాక్రమణ జరపడానికి వెనుకాడలేదనీ, చైనా దురాక్రమణవల్ల ఇండియాతో సమానముగా పాకిస్తాన్‌కు కూడా తీవ్రమైన ప్రమాదం ఏర్పడిందనీ ఉద్ఘాటించింది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో స్వేచ్ఛా ప్రపంచంలోని దేశాలన్నీ ముఖ్యంగా ఆసియా దేశాలు కలిసికట్టుగా కృషి చేయాలనీ, తేనట్లయితే మంగోల్ దండయాత్రికులకు తుల్యమైన ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వుంటుందని ఆ పత్రిక వ్రాసింది.

ఆస్టేన్ అనే పత్రిక చైనా దురాక్రమణను ఖండించి యావత్తు ఆసియాకు ముఖ్యంగా మధ్యప్రాచ్యానికి ఇందువల్ల తీవ్రమైన ప్రమాదం ఏర్పడిందని వక్కాణించింది.

ఇండియాకు వచ్చిన రాజ్యాలు చేస్తున్న సహాయం గురించి పాకిస్తాన్ ఆందోళన చెందడం అర్థరహితమనీ, పాకిస్తాన్ పత్రికల వాతలుచూస్తే సోదరదేశంగా ఇండియాపట్ల తాము నిర్వర్తించవలసిన విధులను పాకిస్తానీయులు నిర్వర్తించలేదనే అభిప్రాయం కలుగుతున్నదనీ వ్రాసింది.

కొలంబో రాజ్యాల ప్రత్యేక ప్రతినిధి

ప్రధాని నెహ్రూతో సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 17

కొలంబోలో సమావేశమైన ఆరు రాజ్యాల ప్రత్యేకదూత జి.ఎస్. పీరిస్ నేటి ఉదయం విదేశ వ్యవహారాల మంత్రాంగ కార్యాలయంలో ప్రధాని నెహ్రూను కలుసుకొని ఇండియా-చైనా సరిహద్దు వివాద శాంతియుత పరిష్కారానికై కొలంబోలో సమావేశమైన రాజ్యాలు రూపొందించిన ప్రతిపాదనల అందిచ్చారు.

పీరిస్ ప్రధానిని ఇరువది నిముషాలపేపు కలిశారు. తర్వాత విదేశాంగ శాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయిని కలిశారు.

పీర్స్ రేపు ఉదయం రంగూన్ మీదుగా పెకింగ్‌కు బయలు దేరుతారు. 21 వ తేదీకి అక్కడికి చేరుకుంటారు.

గుల్బర్గాలోని ఎం.ఎస్.కె. మిల్లు మూసివేత

వందలాది కార్మికులకు నిరుద్యోగం

షోలాపూర్, డిసెం 17

గుల్బర్గాలోని ఎం.ఎస్.కె. ప్రీతి మిల్లు మేనేజిమెంటు మిల్లును మూసివేయడ తో దీంలో పనిచేసే వందలాది కార్మికులు నిరుద్యోగులైనారు. డబ్బు ఇబ్బందులవల్ల ముడిసరుకులోపం వల్ల మిల్లును మూసివేయవలసి వచ్చిందని మేనేజిమెంటు ప్రకటించింది. ఈ మిల్లు మూసివేయబడటం ఇది రెండవసారి. మైసూర్ ప్రభుత్వం ఈమధ్యనే ఈ మిల్లులో 50 శాతం షేర్లుకొని మిల్లు మేనేజిమెంటును తీసుకున్నది అయినా అది మిల్లు నిర్వహణలోగల ఇబ్బందులనుఅధిగమించలేకపోయింది. మిల్లు కార్మికుల ప్రతినిధులు బెంగుళూరు వెళ్ళి మైసూర్ ప్రభుత్వాన్ని ఈ మిల్లు నిర్వహణకై ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టవలసినదిగా కోరనున్నారు.

ఆసియాలో విద్యా ప్రణాళిక

రచయితలు, పరిపాలకులు, పర్యవేక్షకుల శిక్షణ నిమిత్తం ప్రాంతీయ కేంద్రం

న్యూఢిల్లీ, డిసెం 17

పన్నెండు ఆసియా దేశాల నుంచి వచ్చిన విద్యా ప్రణాళికా రచయితలు, పరిపాలకులు, పర్యవేక్షకుల మొదటి కోర్సు పూర్తి అయింది. ఈ శిక్షణ తరగతి 1962 నవంబరు 15వ తేదీ నుంచి ప్రారంభించబడింది. ఈ 12 దేశాలలో ఇండియా, పాకిస్తాన్, కాంబోడియా, సింహళం, ఇండోనీషియా, ఇరాన్, కొరియా, మలయా, నేపాల్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండు, వీట్‌నామ్, దేశాలు ఉన్నాయి.

ఇటు తరువాత శిక్షణ తరగతి 1932 డిసెంబరు 22వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. ఇది వివిధ ఆసియా దేశాల నుంచి వచ్చే విద్యాపర్యవేక్షకులకొరకు ఉద్దేశించబడింది. మొదటి కోర్సుకు ప్రతినిధులను పంపిన దేశాలన్నీ కూడా ఈ కోర్సుకు కూడా శిక్షణార్థులను పంపగలవని భావించబడుతోంది.

విద్యా ప్రణాళికా రచయితలు, పరిపాలకులు, పర్యవేక్షకుల శిక్షణ నిమిత్తం ఈ ప్రాంతీయ కేంద్రము ఆసియాలో వ్యాప్తిమీద విద్యాభివృద్ధికి గాను ప్రపంచ విద్యా సైజ్ఞానిక సంస్థ కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడింది. విద్యా ప్రణాళికా రచన పరిపాలన, పర్యవేక్షణ పద్ధతులను పరిశీలించే నిమిత్తము వివిధ ఆసియా దేశాల కార్యనిర్వాహకులను, ఉద్యోగులను ఒక చోటచేర్చి వారి మధ్య సాన్నిహిత్యం ఏర్పడేలాచెయ్యడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన ప్రయోజనం. ఈ కేంద్రంలో విద్యా ప్రణాళిక, పరిపాలన, పర్యవేక్షణలకు సంబంధించిన సమస్యలపై పరిశోధన నిర్వహించడానికి కూడా తలపెట్టబడింది. సొంతభవనం లేక పోవడంచేత ప్రస్తుతానికి ఈ కేంద్రం న్యూఢిల్లీలోని ఇంద్రప్రస్థ ఎస్టేటులోని భారత పబ్లిక్ పరిపాలన సంస్థ శాలూకు భవనములో ఏర్పాటు చేయబడింది.

1958 నుంచి 1958 వరకు దేశీయ వ్యవహారాలమంత్రిత్వశాఖ కార్యదర్శిగాను, అటుతర్వాత 1958 నుంచి 1931 డిసెంబరు వరకు రాష్ట్రపతి కార్యదర్శిగాను పనిచేసిన శ్రీ వి.వి. పాయ్ ప్రస్తుతం కేంద్రానికి డైరెక్టరుగా ఉన్నారు.

రబ్బరు ఉత్పత్తిలో పెరుగుదల

ఒకకోటి రూపాయల విదేశీ మారక ద్రవ్యం మిగులు

ఎర్నాకులం, డిసెం 17

వర్తమాన సంవత్సరంలోని తొలి పదిహేనెలల్లో గతం సంవత్సరపు పదిహేనెలల కన్నా మూడువేల టన్నులకుపైగా రబ్బరు ఉత్పత్తి పెరిగింది.

రబ్బరుబోర్డు చైర్‌మన్ రామవర్మ ధంపూరన్ పై అంశాన్ని తెలిపారు. 1961లో మొత్తం 20 వేల టన్నుల రబ్బరు మనదేశంలో ఉత్పత్తిచేయబడింది. ఈ సంవత్సరం తొలిపది నెలలో 23 వేల టన్నుల రబ్బరు ఉత్పత్తి జరిగింది. ఈఅధికోత్పత్తి ఫలితంగామనం ఒక కోటి రూపాయల విలువచేయగల విదేశ మారక ద్రవ్యాన్ని మిగుల్చవచ్చు.

సోషలిస్టుపార్టీ రాష్ట్రశాఖ సభలు

హైదరాబాద్, డిసెం 17

సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆరవ మహాసభ కృష్ణాజిల్లా గుడివాడలో డిసెంబరు 21, 22, 23, తేదీలలో జరుగును. ఈ సభకు శ్రీ వి. ముకుందా రెడ్డి అధ్యక్షత వహిస్తారు. పార్టి అధ్యక్షులు శ్రీ రాజారావు యణసింగ్ ప్రస్తుతపరిస్థితులపై మాట్లాడెదరు పార్టీ నాయకురాలు శ్రీమతి తారాదేవి సభను ప్రారంభిస్తారు మరియు పార్టీ నాయకులు శ్రీ కిషన్ పట్నాయక్ (ఎం.పి.) శ్రీ జి. మురహరి (ఎం.పి.) ప్రభృతులు పాల్గొంటారు.

ఈ సభలో సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొంటారు ఈ సభతో పాటు సమాజవాది యువజన సభ కార్యకర్తల సమ్మేళనం కూడాజరుగుతుంది.

శ్రీ జె. హెచ్. సుబ్బయ్యకు జోహార్లు

హైదరాబాదు, డిసెం 17

లాలాగూడా (సాయినగర్)లోని శ్రీ సాయిబాబా దివ్యజ్ఞాన సంఘ కార్యాలయంలో నిన్న సాయంత్రం శ్రీ జె. హెచ్. సుబ్బయ్య మృతి సందర్భం తెలుపుటకై జరిగిన సభలో శ్రీ టి.వి.ఆర్. స్వామి శ్రీ సుబ్బయ్య సేవాపరతను పేర్కొంటూ ఆయనకు జోహార్లు అర్పించారు.

మెనర్స్ కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉప్పాక్ గంజ్

ఫోన్ నెం 4412

హైదరాబాద్, డిసెం 17

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంకె 100 కిలో గ్రాములు)		
పాలకుంబు బియ్యం	48.00	56.0
గుల్లలు	49-00	59 00
నెం. 19 నెంబర్లు	46-00	58-00
దొడ్డుబియ్యం	45.00	49-00
జంగి	44-00	49-00
వానకాలంలు	48.00	54-00
అరగారుతీగెలు	68-00	64-00
గౌర్నెలియ్యం	40-00	48-00
24 నెంబర్లు	62-00	64-00
ఎస్. కె. కె. బియ్యం	60-00	62-00
సాంబర్లు	62-00	70-00
వరంగల్ సాంబర్లు	58-00	75-00
కుసుమబియ్యం	57-00	58-00
పచ్చజొన్నలు	28-00	83.50
చప్పిజొన్నలు	28-00	48-00
తెల్లజొన్నలు	54-00	60-00
పసుపు	158-00	160-00
కందులు పెద్దని	50-00	58-00
కందులు చిన్నవి	46-00	50-00
మినుములు	58-00	64-00
సెనగలు	47-00	49.00
పెసలు	46-00	48-00
ఉలవలు	86-00	57 25
తెల్లం	58-00	62-00
మిరపకాయలు	200.00	260-00
చింతపండు	68-00	106-00
వుల్లిగడ్డ	20.00	29-00
తెల్లగడ్డ	96-00	110-00
తెల్లనువ్వులు	85-00	109.00
ఆముదాలు	56-00	58-00
ధనియాలు	41-00	55-00
కుసుమలు	61-00	64-00
ఇలాతిపల్కు పంకి	88-00	90-00
ఇలాతిపల్కు చిన్నది	64-00	68-00
ఐస్‌సిగోధుమలు	62-00	70-00
శరబతి గోధుమలు	48-00	58-00
పత్తిగింజలు	88-00	89-50
కందిపప్పు పెద్దది	78-00	75-00
కందిపప్పుచిన్నది	68-00	70-00
సెనగపప్పు	50-00	56-00
మినుపప్పు	86-000	89-00
పెసరపప్పు	64-00	66-00
పల్కుమూసె 10కిలోలు	16-00	13-06
బెల్లపిండి	25-50	25-75

పంచాయత్ సమితి బ్లాక్, గద్వాల్

మహబూబ్‌నగర్ జిల్లా

R. C. No. A. 4/180/62 తేదీ: 19-12-62

టెండర్ నోటీస్

రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లు లేక ఫర్మ్‌లు గద్వాల్‌లో పంచాయత్ సమితి బ్లాక్‌గాను కార్యాలయపు భవనము నిర్మించుటకై సీల్డు టెండర్లను యీ క్రింద సంతకము చేసిన వారికి 4-1-1963 తేదీ సా॥ 3-00 గంటలవరకు అందునట్లు పంపవలెను. టెండర్లు ఆదేరోజున అనగా 4-1-1963 తేదీ సా॥ 4-00 గంటలకు టెండర్ దారుల సమక్షమున తెరువబడును.

వివరములు:

1. పని పేరు: గద్వాల్ యందు పంచాయత్ సమితి కార్యాలయపు భవన నిర్మాణము.
2. ఎస్టిమేట్ మొత్తము రు. 49,000/-
3. కంట్రాక్టు మొత్తము రు. 48,872/-
4. డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు పైకము మొత్తము రు. 1,118/-
5. బిల్సునుండి మినహాయించవలసిన సెక్యూరిటీ మొత్తము రు. 5%
6. కంట్రాక్టు విధానము ఏక మొత్తము
7. పూర్తి చేయవలసిన కాలము (9) నెలలు

టెండరు డాక్యుమెంట్లను పంచాయత్ సమితి బ్లాక్ గద్వాల్ వారి కార్యాలయమునుండి దరఖాస్తుమీద పేపర్ టాక్స్‌తో పాటు కట్టవలసిన రు. 10/- చొప్పున చెల్లించిన కార్యాలయము పనిచేయు సమయములో 15-12-1962 తేదీనుండి 31-12-1962 తేదీవరకు పొందగలరు. ప్లానులు, స్పెసిఫికేషనులు పంచాయత్ సమితి బ్లాక్ గద్వాల్ వారి కార్యాలయంలో కార్యాలయము పనిచేయు సమయములలో 15-12-1962 తేదీ నుండి పరిశీలించగలరు.

ఎర్నెస్టుపైకమును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, గద్వాల్ బ్రాంచిలో గాని లేక మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏ పబ్లిక్ ఆఫీసులోగాని ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌కు జమకట్టి సదరు చలానాను టెండరుతో పంపవలెను.

హెడ్ ఆఫ్ అకౌంట్

T. II డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ - డిపాజిట్స్ విత్ లోకల్ బోర్డింగ్ ఇంటరెస్టు (8) అదర్ డిపాజిట్స్ అకౌంట్స్ - డిపాజిట్స్ ఆఫ్ లోకల్ ఫండ్స్ (సి) అదర్ ఫండ్స్ (పి. యస్. ఫండ్స్) III (బి) పి. యస్. ఫండ్స్ గద్వాల్, గద్వాల్ బ్రాంచ్.

అన్ని రేట్లు రూపాయలు, నయాపైసలలో అంకెలలోను, అక్షరాలతోను వ్రాయవలెను. ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్టు మరియు ఇతర సాల్వెన్సీ సర్టిఫికెట్లు టెండర్లకు జతచేసి తప్పక పంపవలెను

ఈ క్రింద సంతకము చేసినవారికి ఏ టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని, ఎట్టి కారణములు చెప్పకుండా నిరాకరించే అధికారము కలదు.

నోట్:- కంట్రాక్టర్లు మరియు ఫరములు వారి పేర్లను జిల్లా పరిషత్, మహబూబ్‌నగర్ వారి కంట్రాక్టర్లుగా రు. 25/-లు చెల్లించి రిజిస్టరు చేయించుకోవలెను. సాల్వెన్సీ సర్టిఫికెట్లను మరియు పి. డబ్ల్యు. డి. లేక బానికి సంబంధించిన శాఖలోని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కాపీలను పంపుటలో తహసిల్ దారు వద్దకి తక్కువగాని రెవెన్యూ అధికారులనుండి పొందవలెను.

సం॥ × × ×

బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి
పంచాయత్ సమితి బ్లాక్ గద్వాల్.

కాయర్ బోర్డుయొక్క అధికారపు డీలర్లు:

ది కొచ్చిన్ సెంట్రల్ కో-ఆపరేటివ్ కాయర్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్. నెం: 438, 16/17, సెంట్రల్ ఎవెన్యూ, గాంధీబాగ్ నాగపూర్-2., ది హైదరాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్రిటింగ్, సొసైటి లిమిటెడ్ 5-8-655 స్టేషన్ రోడ్, హైదరాబాద్., ది కొచ్చిన్ సెంట్రల్ కో-ఆపరేటివ్ వ్యాండ్రాక్వాస్ సొసైటి లిమిటెడ్ నెం: 11,281, ప్రాంచి దర్బార్ హాల్ రోడ్, ఎర్నాకులం., మెసర్స్: శ్రీ రామా కార్పొరేషన్ లూథర్ రోడ్, విజయవాడ-2., మెసర్స్: ఎస్. కోదర్ పి. లి. నెం. 7, త్రివాండ్రం.

నేషనల్ ఎక్కో రేడియో ఉంటే సంవత్సరమంతా

పండుగ రోజులవలె గడిచిపోతుంది

పండుగ రోజులు అయిన తరువాత కూడ కుటుంబములో అందరూ హాయిగా కాలక్షేపము చేయుటకు ఒక నేషనల్-ఎక్కో రేడియోను పెట్టుకుంటే చాలును! దీనితో యింట్లో అందరూ సంగీతము మరియు వినోదముల క్రొత్త ప్రపంచపు అంచులకు తేలిపోతారు.

ఈ రేడియోలు మీ అరిడునికి తగినట్లు మీ అందుబాటులో ఉన్న ధరలలో ఉండేలా తయారుచేయబడినవి. ఇవి సొగసైన 9 మోడలులో రు. 125.00 నుండి రు. 725.00 వరకు వివిధ ధరలలో లభిస్తున్నాయి. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో రేడియో డీలరునైనా వీటిని ఉచితముగా పెట్టమని వినండి.

మోడలు యు-756: 3 నోవల్ వాల్వులు, 2 బ్యాండులు. తక్కువ ధరదైనా పెద్ద సెట్‌వలె పనిచేయును! అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 125.00





మోడలు యు-764 5 వాల్వులు, 3 బ్యాండులు. అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 265.00



మోడలు యు-755: 6 నోవల్ వాల్వులు, 3 బ్యాండులు, సొగసైన క్యాబినెట్. రు. 355.00





మోడలు ఎ-744: 4 బ్యాండులు, 8 వాల్వులవలె పనిచేసే 6 నోవల్ వాల్వులు. సొగసైన క్యాబినెట్. రు. 405.00



మోడలు 768 9 వాల్వులవలె పనిచేసే 6 నోవల్ వాల్వులు, 8 బ్యాండులు. కళ్ల క్యాబినెట్. రు. 570.00



మోడలు ఎ-767: 7 వాల్వులు, 8 బ్యాండులు. పెద్ద అందమైన క్యాబినెట్. రు. 725.00



మోడలు బి-764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 265.00



మోడలు బి-755: డ్రై బ్యాటరీ సెట్. 5 నోవల్ వాల్వులు, 3 బ్యాండులు. అందమైన క్యాబినెట్. రు. 355.00

అన్ని ధరలూ ఎక్సైజు డ్యూటీతోసహా; పన్నులు అదనము

ప్రత్యేకాధికారం పొందిన డీలర్లు:

1) కాళిదాస్ రేడియోస్ (2) కాళిదాస్ బి. పురోహిత్ (3) ఎస్. వి. జెస్ రేడియో & ఎలక్ట్రికల్స్

బ్రాంచీలు: హైదరాబాద్, ఫోన్: 4594. 6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292. 5-8-542, అబిడ్‌రోడ్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

మంగళ, బుధ, గురు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

భాగ్యరేఖ

(తెలుగు)

తా॥ ఎన్.టి. రామారావు, జమున రేలంగి, సూర్యకాంతం, జానకి.

మనోహర్

సికింద్రాబాద్

12 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

దర్శకుడు: వి. మధుసూదనరావు

సంగీతం: ఘంటసాల

కమల్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

—ఈస్టిండియా రిలీజ్.

21-12-62 శుక్రవారం మ॥ 12-30కు

గొప్ప విడుదల

మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

దర్శకత్వం: మహబూబ్. సంగీతం: నౌషాద్.

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

డిసెంబర్ 21 శుక్రవారం నుండి 23 ఆదివారం వరకు రెండు థియేటర్లలోను 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ప్యాలెస్‌లో బుధవారం ఉ॥ 10-00 నుండి 1-00 గం. మధ్యన మరియు ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.

మరియు లిబర్టీ- నాంపేడ్.

10 వ సంయుక్త వారం!

విశాల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామరాజు కథ

(తెలుగు)

తా: శాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజనాల, మిరాకుమారి.

రాహత్-ముషీరాబాద్. 6-30 మరియు 9-30. 4వ వారం

సెలెక్టు-బొల్లారం ఆటలు: 2-45, 6-30, 9-30. 2వ వారం

శ్రీరామ్- వరంగల్. శ్రీ ప్రభాత్- నిజామాబాద్

తదుపరి మార్పు: రీగల్-హైదరాబాదు. పూర్ణాపిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

సారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, కన్నాంబ, పద్మనాభం, గిరిజ, శారద.

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ హైదరాబాద్. & రాజేశ్వర్ సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

—నవయుగ.

8 వ వారము

అమరా ప్రొడక్షన్స్ సమర్పించు దేవర్ ఫిల్మ్స్

వీరపుత్రుడు

(తెలుగు)

తా: వి. సరోజాదేవి, కన్నాంబ, ఎమ్.ఆర్.రాధ, ఎమ్.జి.రామ్‌చంద్రన్.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30.

లక్ష్మి- వరంగల్ శశి మహల్- రాయ్‌చూర్

జై హింద్ టాకీస్- సూర్యాపేట్

—వాడి విడుదల.

Edited printed and published by N. Nrotham Reddy M. A. for the golkonda puabli cation Ltd at Golkonda printing press Hyderabad(A.P)

ఆంధ్ర-తెలంగాణా సహకార సంస్థలు

సబ్‌రిజిస్ట్రార్లు సీనియర్ యిన్సుపెక్టర్ల సర్వీసుల యేకీకరణ పరిశీలనలో వున్నదని సహకారశాఖ మంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెం 17

రాష్ట్రంలో సహకార పద్ధతులపై నిర్వహించబడే యెయిరీలు యేవీ లేవని రాష్ట్ర ఆర్థిక సహకారశాఖల మంత్రి శ్రీ రామబ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ వేమయ్య ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్లు, సొసైటీల సీనియర్ ఇన్సుపెక్టర్ల పదవుల యేకీకరణ ప్రతిపాదన ప్రభుత్వపరిశీలనలో వున్నదని శ్రీ వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారాయన.

1962-63 విద్యా సంవత్సరములో రాష్ట్రంలో ప్రభుత్వంచే నిర్వహించబడుచున్న 6 వైద్యకళాశాలలలో ప్రవేశం కోరుతూ 8049 మంది విద్యార్థులు దరఖాస్తులు పంపారని వారిలో 2047 మందికి ప్రవేశం ఇవ్వబడలేదని ఆరోగ్య వైద్యశాఖల మంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్ (శ్ర) అయ్యపు రెడ్డికి తెలిపారు.

ఉద్యోగాలలోవున్న 58 మంది వైద్యాధికారులు విదేశ సంస్థలందు ఉన్నత విద్యలో శిక్షణ పొందుతున్నారని వారిలో 5 గురు యిప్పుడు విదేశాల ఉన్నత విద్యను ఆశ్రయిస్తున్నారని వారు విదేశాలకు వెళ్ళడానికయి జీతాలు దేరి నప్పటినుంచి అయ్యే ఖర్చు మన రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారాయన. ఈ అధికారులు విదేశాలలో వున్న సమయంలో వారి కుటుంబపోషణ నిమిత్తం వారి జీతాన్ని యిక్కడనే వారి కుటుంబాలకు చెల్లించబడుచున్నదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఉద్యోగులు విదేశాలలోవున్న సమయంలో వారివిధులు నిర్వహించుటకయి ప్రత్యామ్నాయ ఉద్యోగులు నియమించబడ్డారని అయిన చెప్పారు.

నారాయణగూడలోని ప్రివెంటివ్ మెడిసిన్ యిన్‌స్టిట్యూట్‌లో నియమించబడ్డ 23 మందిశాస్త్రీయఉద్యోగులు పనిలేని కారణాల తొలగించబడ్డారని వీరిలో 14 మందిని హైదరాబాదుజిల్లా ఆరోగ్యశాఖ ప్రధాన వైద్యాధికారి కార్యాలయములో తిరిగి నియమించటం జరిగినదని ఉద్యోగ ఖాళీలు లేనందున మిగతా వారికి (12 మందికి) ఉపాధి కల్పించుటకు వీలులేక పోయిందని రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖల మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డికి తెలియచేశారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధం అమలువల్ల ప్రభుత్వానికి వస్తున్న తగ్గిన లాభాలు వెన్యూలు రూ. 7.95 కోట్లు నష్టం రాగలదని అంచనా వేయబడిందని రాష్ట్ర అబ్కారీ శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ప్రశ్నకు జవాబు చెప్పారు. (1945- 46లో) ఆంధ్రా జిల్లాలలో మద్యనిషేధం అమలు పరచి నప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూలో యేటా రూ. 5,16,95,879లు లోటు యేర్పడిందని మద్యనిషేధం అమలు పరచుటకు ప్రతి సంవత్సరం రూ. 29,90,289లు వ్యయమగుచున్నదన్నారాయన.

సెంట్రల్ రైల్వే

నోటీసు

1962 సం॥ డిసెంబర్ 20 వ తేదీనుండి 819 డౌన్ హైదరాబాద్-కాజీపేట ఎక్స్‌ప్రెస్ 485 డౌన్ పర్లి వైద్యనాథ్- సికింద్రాబాద్ ప్యాసింజర్ మరియు 484 అప్ సికింద్రాబాద్ హైదరాబాద్ ప్యాసింజర్ రైళ్లు సికింద్రాబాద్ స్టేషనుల మధ్య మార్చబడిన నూతన వేళల ప్రకారము నడుచును. ఈ నూతన వేళలు ఇందుకు సంబంధించిన స్టేషనులవద్ద దొరకగలవు.

3వ వారము

ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్స్

భార్యాభర్తలు

(తెలుగు)

తా॥ ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, గిరిజ.

దిల్‌షాద్-హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30

—నవయుగ

భారతదేశంలో రెండుగ్రామాలు

బ్రిటన్‌లోని ఒక పట్టణం సహాయం

న్యూఢిల్లీ, డిసెం 17

భారత దేశంలోని రెండుగ్రామాలకు పా 900లుచేసే చిన్న చిన్న వ్యవసాయ పరికరాలను సప్లయ్ చేసి కుటీర పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడాలని కంబర్లాండ్‌లోని మేరిపోర్టు నగరవాసులు నిర్ణయించారు. గ్రామాల పేర్లను నిర్ణయించవలసి ఉన్నది.

ఈ కృషికి నగరవాసులు చూపించిన ఉత్సాహం ఆశ్చర్యం కలిగించినదని మేరిపోర్టు జూనియర్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు, రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ డబ్ల్యు. క్రెల్లిన్ చెప్పారు. ఈ పథకాన్ని చర్చించేందుకు రోటరీక్లబ్ ఏర్పాటుచేసిన సమావేశానికి పట్టణంలోని 50 సంఘాల ప్రతినిధులు వచ్చారు. హైదరాబాదు పాలపథకానికి పా 4,000 యంత్రాన్ని సప్లయ్ చేసే కృషి గేట్స్‌హెడ్‌లో జరుగుతున్న సంగతి తెలిసినదే.

రాంజీట్రోఫీ క్రికెట్ పోటీ

రెండు టీముల పంపుతుండటంపై అసెంబ్లీలో ప్రశ్న

హైదరాబాదు, డిసెం 17

రాంజీట్రోఫీ క్రికెట్ పోటీలో మన రాష్ట్రంనుండి ప్రాతినిధ్యం వహించే హైదరాబాదు ఆంధ్ర టీముల ఏకం చేసే ప్రతిపాదన ఏదీలేదని నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజు తెలిపారు.

ఇండియా క్రికెట్ కంట్రోలు బోర్డు ఈ రెండు ప్రాంతాలకు రెండు సంస్థలు ఉండటానికి రెండు టీముల పంపడానికి అంగీకరించినదని అందువల్ల ప్రస్తుత పద్ధతే కొనసాగగలదని వీరన్నారు.

ఈ రెండు టీముల కలిపి ఒక మంచి టీముగా రూపొందించవచ్చునుకదా? అన్న ప్రశ్నకు వీరు మహారాష్ట్రలో బొంబాయి మహారాష్ట్ర విదర్భ అని మూడు క్రికెట్ సంఘాలున్నాయన్నారు.

పైర్లకు కీడుచేసే కీటకాల నిర్మూలన పద్ధతులు

న్యూఢిల్లీ, డిసెం 17

భారతదేశంలో పైర్లకు గిడ్డంగులలోని ఆహార ధాన్యాలకూ చెడుపు చేసే కీటకాలను నిర్మూలించే పద్ధతులను లండన్‌లోని బ్రిటిష్ వ్యవసాయ శాఖ శాలూకు కీటక సంహార పరిశోధనాలయంలో నేర్చుకుంటున్నారు. వారి పేర్లు-మద్రాస్ వ్యవసాయశాఖలో ఉద్యోగి శ్రీ ఎస్. వేణుగోపాల్, కలకత్తాలోని ప్రభుత్వ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాలూకు శ్రీ యల్. ముఖర్జీ కొలంబో ప్రణాళిక సౌకర్యంతో వీరిద్దరూ మూడు నెలల శిక్షణ పొందడానికి బ్రిటన్‌కు వెళ్ళారు. పైన పేర్కొనిన పరిశోధనాలయంలో శిక్షణ తరువాత, బ్రిటన్‌లో పర్యటించి పంటలకు చెడుపు చేసే కీటకాల సంహారానికి అక్కడ అమలు జరుగుతున్న పద్ధతులను పరిశీలిస్తారు.

సర్వోదయ-నిర్మాణ కార్యకర్తల కృషి సమన్వయ సంఘం

హైదరాబాదులో యేర్పాటు

హైదరాబాదు, డిసెం 17

రాష్ట్ర సర్వోదయ మండలి కార్యనిర్వాహక కమిటీఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ నిర్మాణ-సంస్థల ప్రతినిధుల ఇతర ఆహూతుల సమావేశం గాంధీభవనంలో ప్రభాకర్‌జీ అధ్యక్షతన మొన్న జరిగింది. సమావేశమునకు రామేశ్వరి నెహ్రూ (అ.భా. హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షురాలు), శ్రీ వి. తిమ్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగబోర్డుఅధ్యక్షులుపండిట్ నరేంద్రదేవ్, శ్రీయుతులు నాదిలాల్ గోపాల కృష్ణయ్య, చింతలపూడి, వర ప్రసాదమూర్తి రాజగోపాలు పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు, యితర ప్రముఖులు హాజరయ్యారు. శ్రీ ప్రభాకర్‌జీ సభను ప్రారంభించారు.

శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ, శ్రీ వి. తిమ్మారెడ్డి, పండిట్ నరేంద్రదేవ్, శ్రీ నాదిలాల్, గోపాలకృష్ణయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ దేశంలో ఏర్పడ్డ అవాంతర పరిస్థితుల దృష్ట్యా జరుగుతున్న రక్షణకృషికి తోడ్పడవలసిందని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

సర్వోదయ వాదులు, నిర్మాణ కార్యకర్తలు చేయువిని సమన్వయ పరిచితద్వారాఒక ఉద్యమాన్ని సాగించుటకు ఈ క్రింది వారితో ఒక కమిటీ ఏర్పాటు చేయబడినది. కమిటీసభ్యుల పేర్లుఇవి. శ్రీయుతులుపండితనరేంద్రదేవ్, వి.వి.నాదిలాల్‌గోపాలకృష్ణయ్య.

ప్రస్తుతాంశం:-

కమ్యూనిస్టుచైనా యుద్ధతంత్రం

యుద్ధతంత్రం అంటే సర్వసాధారణంగా సైనికబలాలను పోరాటానికై అనువైన పద్ధతిలో వినియోగించడం అని అర్థం చెప్పుకోవచ్చు. కాని చైనావారి యుద్ధతంత్రం మాత్రం తమామూలు సంప్రదాయాలకు కొంత భిన్నముగా ఉన్నట్లు తోస్తుంది. చైనావారు సంబంధించిన విషయం యే చైనా కానివ్వండి, మనలో బాగా చాలా మంది విద్దూరంగా యత్నప్రశ్న మోస్తరు తోచవచ్చు. వారి అతి రహస్యపు తెరల చాటునించి వచ్చే విషయాల సంగతి ఇక చెప్పనే వద్దు. చైనావారి తత్రం యెత్తుగడలు కొద్దగా తోచవచ్చు. అందుకు ముఖ్యమైన కారణాలు రెండున్నాయి. ఒకటేమిటంటే అధునిక పద్ధతులకుఅనుగుణంగా ఉన్న సైన్యం ఏదయినా అందుకు సంబంధించి ఉన్న నియమనిబంధనలను పాటిస్తుందని అనుకోవడము సహజం. అయితే ఆ సైన్యం అనుసరించే విధానాలు సర్వసాధారణంగా అమలులో ఉన్న నిబంధనలకు అనుగుణముగా లేనప్పుడు విడ్డూరంగా తోస్తాయి. ఆశ్చర్యం లేదు. యిక రెండవ కారణం యేమిటంటే-సంప్రదాయసిద్ధమైన యుద్ధవర్యలను నడపడం అంటే చైనావారి గల ఉద్దేశాలు గెరిల్లా యుద్ధానికి అనుసరించి ఏర్పడినవని, దానితో కాస్తో కూస్తో సంబంధం ఉంటుందనీ మనం సాధారణంగా మరిచిపోతాము. చైనావారి నాయకులకి - అందులో ముఖ్యంగా తలలు పండిన పెద్దలకి పాత పద్ధతులంటే అమితమయిన మక్కువ, పాపం. వాటిని వదిలిపెట్టుకోలేరు. వారికి మనుషులన్నా, ప్రాణాలన్నా లెక్కగా అత్యంతం లేదు. పెద్ద బ్రహ్మాండమయిన గుంపుగా వచ్చి దాడి జరుపుతారు. చైనా సైన్యం నేర్చుకున్న ఎత్తుగడలు తంత్రమూపవయినా మావ్ సేతుంగ్. మహాశయుడు శంఖుకోనించిపోసినవే కనక చైనా సైన్యం విధానాలను గురించి తెలుసుకోవాలి అంటే ఆయన గారిఅమూల్యఅభిప్రాయాలనుగురించి తెలుసుకుంటే సరిపోతుంది. దీర్ఘకాలంపాటు సాగే యుద్ధాన్ని నడపడం యెలాగఅనే విషయమై ఆయనకొన్ని సూత్రాలు సెలవిచ్చాడు. వాటినే చైనా సైన్యం అనుసరిస్తుంది. చాలా కాలంపాటు పాగే యుద్ధకాండను మూడు ఘట్టాలుగా విభజించాడు మావ్ సేతుంగ్. మొదటి ఘట్టములో తమ సైన్యాలు వెనక్కి తగ్గడానికి సిద్ధంగా ఉండాలి - సంఘాలం తక్కువగా ఉండటంవల్ల కానివ్వండి, ఆయుధాల కొరత మూలంగా కానివ్వండి. అంటే, ఇది ఒకవిధమయిన ఆత్మరక్షణ క్రిందకు వస్తుందన్నమాట. నిజంగా ఆత్మరక్షణఅనికూడా కాదు లెండి. మరోచోట ఎక్కడో పోరు సాగించడానికన్నమాట అలా చేయడం. ఇలాంటి సందర్భంలోవారు ఎండకిగానీ వాన కిగానీ ఉన్నచోట ఉండలేరు. అంటిదికానీ లత్తవపెట్టకుండానిరంతరంశత్రువులను వెళ్ళి కవ్వించి, మళ్ళీ వారికి చిక్కకుండా పారిపోతుంటారు. నిలబడి యుద్ధం చేయరు. ఎదుటివారిమించి విపరీతంగా సంఖ్యాబలం ఉంటేనే దాడిచేయడం.

ప్రాణం గడ్డి పోచతో సమానం

ఇక రెండవ ఘట్టం ఎప్పుడు మొదలు అవుతుందంటే-శత్రుసైన్యం బాగా ఒక్కచోటగా కాకుండా వ్యాపించి ఉండి మరీర్ఘమయిన సరఫరా మార్గాల మీద ఆధారపడి ఉన్నప్పుడు-అప్పుడు. ఈ సమయంలోనే గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేస్తారు. ప్రాణనష్టం ఉంటుందంటూరా మరేం ఫరవా లేదు. ఈ ఘట్టంలోనే గెరిల్లా మూకలు మామూలు సైనికులుగా రెలామణి కూడా అవుతాయి. ఈ రెండు ఘట్టాలలో ఏది ఎప్పుడు పూర్తి అవుతుందో లెక్క అంటూ లేదు. దానితో అవసరం ఏముంది గనుక పూర్తి కావడమే ప్రధానం. యుద్ధ నిర్వహణకు సంబంధించిన ఈ వైఖరే అడుగడుగునా చైనావారి విషయంలో మనకు గోచరమవుతుంది. ఎన్ని సంవత్సరాల పాటయినా యుద్ధం చేసేందుకు వారు సిద్ధమే. యుద్ధం చేయడం అనేది ఒంట జీర్ణించి పోయేదాకా వారు అలా చూస్తూనే ఉంటారు. ఇదంతాకూడా యుద్ధతంత్రం మాత్రమేకాదు. దానికి అతీతమయినది.

ఇక మావిస్‌తుంగ్ మహాశయుడు సెలవిచ్చిన మూడవ ఘట్టంలో వారి సైన్యాలు గెరిల్లాల తోడ్పాటుతో బాగా పెద్ద ఎత్తున ఎదుటి వారిపై దెబ్బతీయడానికి పూనుకుంటాయి. అంటే గెరిల్లా పోరాటంతోపాటు సంప్రదాయ సిద్ధమయిన యుద్ధాలు కూడా ఉంటాయన్నమాట ఈ ఘట్టములో ప్రాణ నష్టానికి లక్ష్యపెట్టక ఉన్న ప్రదేశం అనుకూల మయితదా కాదా అని ఆలోచించక తోచినన్ని విధాల యుద్ధం చేయడమే ఈ దశలో వారి విధానం. శత్రుప్రాంతాలలో రహస్యంగా ప్రవేశించడం మైళ్ళ తరబడి సైన్యాలను నడిపించడం, ఆయా ప్రాంతాలమీద బడి దోచుకొని తినడం లేక దురద తీరేదాకా పోరు సాగించడం-ఇదే వారి యుద్ధనీతి వారి సైనికుల సంఖ్యా బలానికి తట్టుకోలేకనే ఎదుటివారు విసిగివేసారి పోతారు. ఓపిక నశించిపోతుంది. ఇదంతా మామూలుజనానికి యుద్ధ వ్యవహారాలమీటో తెలియనివారికి అయోమయంగా తోచవచ్చు. కానిమావ్ సేతుంగ్ ఉపదేశాల సంగతిని గనక దృష్టిలోఉంచుకుంటే చైనా సైన్యాల ఎత్తుగడలు సుభంగా అర్థమవుతయ్.

(ఎ. ఐ. ఆర్. హైదరాబాదు కేంద్ర సౌజన్యంతో)

ఉచిత హిందీ తెలుగు మిడిల్ స్కూలులో టీచర్ తొలగింపు

హైదరాబాద్, డిసెం 17

బైరతాబాదు నిమ్నల్క్ హిందీ తెలుగు మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయులందరి బర్తరఫు జరిగిన సందర్భంలో ఉపాధ్యాయ నియోజక వర్గమునుండి శాసనమండలి సభ్యులు శ్రీ వి. వి. రామచారి. శ్రీ వి. నరసింగరావు యీ క్రింది సంయుక్త పత్రికా ప్రకటన చేయుచున్నారు. "ఎట్టి కారణములు తెలుపకయే తగు నోటీసు యివ్వకుండగనే నిమ్నల్క్ హిందీ తెలుగు మాధ్యమిక పాఠశాల యాజమాన్య వర్గము అందలి ఉపాధ్యాయులను బర్తరఫు చేయుట ఆశ్చర్యము. పాఠశాలలో మేనేజిమెంటు చేయుచున్న అక్రమాలు, అవినీతిపై విద్యాశాఖ విచారణ చేయుచున్న సమయంలో యీ చర్య ఆశ్చర్యకరముగా మన్నది. విచారణను స్వీకరించుకొని మేనేజిమెంటు ఒక పాఠశాలను మూసివేసి, పిమ్మట పాఠశాలలో అందరిని క్రొత్త ఉపాధ్యాయులను నియమించడం, పాతవారిని పదుగురిని తొలగించడం చట్టరీత్యా పేరాకుండ పాలకవర్గము అవలంబిస్తున్న నిరంకుశ చర్య ఇక సాధించునది. రాష్ట్ర ప్రభుత్వము వెంటనే దర్యాప్తు చేసి తొలగించబడిన ఉపాధ్యాయులను తిరిగి వారి పదవులలో నియమించాలి" అని కోరుచున్నాము.

జ్యుయెలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

హైదరాబాద్

డైరెక్టర్ జ్యుయెలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజినల్ ఆఫీసు, "ఆలీ జవన్ బిల్డింగ్" సుమయూన్‌నగర్, హైదరాబాద్-28 (ఆం. ప్ర.) వారు కార్యాలయపు కట్టు పరికరములను సప్లయిచేయుట కొరకు సీలుచేయబడిన టెండర్లను 9-1-1963 తేదీ వరకు అంగీకరించెదరు. మొత్తము విలువ సుమారు రు. 87,060/- లు. టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10/- లు. మిగతా వివరములకొరకు 22-12-1962 తేదీ గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ నుండి తెలిసికొనగలరు.

DA-8.6(8)/62

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్, సికింద్రాబాద్

వేలం ప్రకటన

సికింద్రాబాద్‌లో చెకూర్నినగర్ యందు గల మునిసిపల్ స్టోర్సు ఆవరణలో పడియున్న అనేకరకముల పనికిరాని వస్తువులను కొనుటకుగాను సీల్డుకొటేషన్లు కోరబడుచున్నవి. వేలపు వివరములు వస్తువుల పరిస్థితి సికింద్రాబాద్ డివిజన్ యొక్క ఇంజినీరింగ్ అకౌంట్స్ శాఖాధికారి కార్యాలయములో కార్యాలయము పనివేయు వేళలయందు పరిశీలించగలరు.

కొటేషనులను అడిషనల్ సిటీఇంజినీర్ మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ వారి వద్ద ఉంచబడు పెట్టెలో 28-12-1962 తేదీ సా॥ 1-00 గంట లోపున ఉంచవలెను. ఆలస్యముగా వచ్చే తదుపరి కొటేషనులు అంగీకరింపబడవు.

యం. జాఫర్ మొహియుద్దీన్

అడిషనల్ మునిసిపల్ కమిషనర్ తరపున,

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్,

సికింద్రాబాద్ డివిజన్.

పెనుకొండ డి॥ మున్సిఫ్ కోర్టులో

OS 64/62

వాది:- B. మహదేవప్ప- హిందూపురం

ప్రతివాదులు:- (1) అక్కులప్ప (2) అదివారాయణప్ప (3) నంజప్ప (4) రామిరెడ్డి (5) గవిరెడ్డి (6) అంజినప్ప- లేపాక్షి.

పై నెంబరులోని వాది ప్రాంపరీల కాలము 563-69 N.ps రాజీపట్టు కోసు ప్రతివాదులపైన దాఖలేసి వారిఆస్తులను తీర్పుకు ముందు అటాచ్ కూడా I. A. 225/62 లో కోరినాడు. గాన 4 వ ప్రతివాది రామిరెడ్డికి పైవాటికి తనకేమైనా ఆక్షేపణలు వున్నయెడల అందుకు 22-12-62 తేదీలు పై కోర్టులో స్వతాహాగాగానీ, వకీలుద్వారా గానీ హాజరై తెలుపుకొనుటకు తప్పినయెడల అతని పరోక్షములో తీర్మానించబడునని ఇందువల్ల 4 వ ప్రతివాదికి తెలుపడమైనది.

(సం) కె. జి. వెంకటరావు బి. ఏ. బి. ఎల్.

ప్లీడర్, పెనుకొండ.

21-12-1962 శుక్రవారంనాడు

గొప్ప విడుదల

మొదటి ఫ్రేమందు తుదిదాకా మిమ్ములను తకికుల చేయును

ఏ. వి. ఎమ్. స్టుడియోస్ సమర్పించు

మురుగన్ బ్రదర్స్:

ప్రజాశక్తి

తా: జి. వి. సరోజ, లీలా, కుమారి సరస్వతి, రామదాస్, అశోక్, ఆనందన్.

నౌరంగ్ & మినర్వా

పూరి వర్కింగ్ వర్క్స్ థియేటర్, హైదరాబాద్ సికింద్రాబాద్

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

21 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2-45 లకు గొప్ప విడుదల

బలవత్తరమైన కథా సంవిధానంకల చిత్రం, చలనచిత్ర చరిత్రలో ఒక నూతనాధ్యాయం.

శ్రీ విజయ గోపాల్ ప్రొడక్షన్స్ వారి

చిట్టి తమ్ముడు

(తెలుగు)

దర్శకత్వం: తిలక్ సంగీతం: పెండ్యాల



తారాగణం:- శాంతారావు, రాజనాల, రామకృష్ణ, రమణారెడ్డి, చదలవాడ, బాలకృష్ణ, కె. వి. ఎస్. శర్మ, పి. ఎస్. ఆర్. రాజసులోచన, సంధ్య, సూర్యకాంతం, మున్నగువారు గ్రేగెస్టు తారలు: జగ్గయ్య, దేవిక.

దిల్‌షాద్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్. మార్కండేయ వరంగల్.

ఆటలు: 2-45, 6-15, 9-30. పూర్ణా పిక్చర్స్ విడుదల.